

2లో..

# నేడు యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం పర్యటన

**ఖరారు అయిన టూర్ షెడ్యూల్**


భువనగిరి,ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లాలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పర్యటన ఇలా సాగనుంది. ఉదయం తొమ్మిది గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్ట ర్ లో బయలుదేరి 9 గంటల 20 నిమిషాలకు యాదగిరిగుట్ట ప్రేసిడెన్షియల్ సూట్‌కు చేరుకోనున్నారు. ఉదయం 9:30 నుంచి 10 గంటల మధ్యకాలంలో ప్రెసిడెంట్ సూట్ లో విశ్రాంతి తీసుకుంటారు.


నల్లగొండ **వార్త**

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 8, నవంబర్ 2024 16 పేజీలు

# ఒడవని కథ.. తీరని వ్యథలు

- కాసులు లేక కదలని కాల్వలు
- తొలగని సాగునీటి కన్నీళ్ళు
- నిధుల లేమితో అర్ధాంతరంగా ఆగిన వైటీడీప పనులు
- అధికారుల గుప్పిట్లోనే యాదాద్రి పాలన
- నేతలు మారుతున్నా.. మారని ప్రజల తలరాతలు
- సీఎం పర్యటనపైనే గంపెడు ఆశలు

9 లో..





**భువనగిరి, ప్రభాతవార్త :** మూడు మునుగులు మునిగితే సర్వ రోగ నివారణ జరిగే మహిమగళ్ళ పుష్కరిని ఉన్న యాదాద్రి దేవస్థానం... విశ్వవైద్యుడై సాక్షాత్తు నరసింహస్వామియై భక్తుల శారీరక, మానసిక బాధలు తొలగించే మహిళ గల పుణ్యభూమిగా ప్రాచుర్యం గల జిల్లా ఇది... కానీ నాణెనికి ఒకవైపే అన్నట్టుగా ఉంది యాదాద్రి భువనగిరి జిల్లా దుస్థితి. మా జిల్లా వాసుల ఒడవని కథ ... తీరని వ్యథలు ఇవి ... నిత్యం రసాయన వ్యర్థాలను తన గర్భంలో దిగమింగుకుంటున్న మూసీ నది గంగతోనే దాహం తీర్చుకుంటున్న దుస్థితి. తలాపునే గోదావరి జలాలు పారుతున్నా బీడు భూములకు చేరని దౌర్భగ్యం పుష్కలంగా పంటలు పండించిన నోటిలో రుచించని ముద్ద తీరు ధాన్యం... ఇంతటి సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్లాడుతున్నా .. కర్షకుల కన్నీళ్ళు తూడ్చే నాధుడే కరువయ్యారు.



2 లో..

# అధిక ధర నియంత్రణ చర్యలు

ప్రభాతవార్త, సూర్యాపేట:

పేద, మధ్యతరగతి వారు ఇల్లు నిర్మించుకోవాలంటే ఇసుక ధరలు అందుబాటులో లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. సామాన్యులకు ఇసుక ధర మోయలేని భారాన్ని మోపుతుంది. కొందరు ఇసుక అక్రమ వ్యాపారం చేస్తూ ఆదాయాన్ని పొందుతున్నారు. అక్రమార్కులకు ఇసుక అక్రమ వ్యాపారం ఉపాధి కల్పిస్తుంది. కానీ పేద మధ్య తరగతి వారు మాత్రం ఇబ్బందులు పడక తప్పడం లేదు. ప్రతి ఒక్కరు సొంత ఇల్లు నిర్మించుకోవాలని అనుకుంటారు. ఈ క్రమంలో ఇసుక ధరలు విపరీతంగా పెంచడంతో సామాన్యులకు పాలు పోనీ పరిస్థితి నెలకొంది.

- నూతన పాలసీకి శ్రీకారం
- జిల్లాలో ఇసుక రీచ్‌ల గుర్తింపు
- రిజిస్ట్రేషన్ చేసుకునేలా అవగాహన
- తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు






## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



16లో..

వైష్టవి రైస్‌మిల్లును సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిర్యాలగూడ, ప్రభాతవార్త:

ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రైతులు పండించిన సన్న, దొడ్డు రకం వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర, బోనస్ పొందాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

# అధిక ధర నియంత్రణ చర్యలు

**మొదటి పేజీ తరువాయి**

ట్రాక్టర్ ఇసుక ధర 5000 రూపాయల నుంచి 8000 వేల వరకు పలుకుతుంది. ఈ క్రమంలో సామాన్యులు ఇల్లు నిర్మించుకోవాలంటే తలకు మించిన భారంగా తయారైంది. తప్పని పరిస్థితుల్లో అప్పులు చేసే ఇల్లు నిర్మించుకోక తప్పడం లేదు. నూతన విధానం ప్రకారం ఒక్క ఇసుక ట్రాక్టర్ ఖరీదు రూ .1800 నుండి రూ .2000 లకు లభిస్తుంది. కొత్త విధానము అమలు అయితే సామాన్యులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఇసుక ధరలు కూడా అందుబాటులో ఉంటాయి. లేనిపక్షంలో ముందు ముందు ఇసుక ధరలు మరింత పెంచుతారు. అక్రమార్కు లకు ఈ వ్యాపారము లాభసాటిగా ఉండడంతో ధరలు మరింత పెంచనున్నారు. ఇసుక అక్రమ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వము సన్నాహాలు చేస్తుంది. పలువురికి ఉపాధి కల్పించడంతోపాటు తక్కువ ధరకు ఇసుక లభించేలా ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో మన ఇసుక మన వాహనము పేరుతో ఇసుకపాలసికి శ్రీకారం చుట్టింది. ఈ పాలసీ ప్రకారం తక్కువ ధరకు ఇసుక లభిస్తుంది. పేదలకు భారం తగ్గుతుంది. సూర్యాపేట జిల్లాలో ముందుగా ఈ విధానాన్ని జాజిరెడ్డిగూడెం లో పాలనాధికారి చేతుల మీదుగా సాధ్యమైనంత తొందరలో ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నారు. నూతన పాలసీని అమలు చేయకపోతే ముందు ముందు పేదలు మరింత ఇబ్బంది పడే అవకాశం లేకపోలేదు. జిల్లాలో రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీరాజ్ శాఖ అధికారులు రీచ్ ల గుర్తింపు గాను సర్వే నిర్వహించారు. వర్షాలకు నీరు ఎక్కువగా ఉండటంతో జిల్లాలో ప్రస్తుతం మూడు ప్రాంతాల్లో ఇసుకరీచులు గుర్తించినట్లు అధికారులు పేర్కొన్నారు. నూతనకల్, అర్వపల్లి, అనంతగిరి మండలాలలో మూడు చోట్ల ఇసుక రీచ్ లను గుర్తించారు. మోతే మండలంలో కూడా ఇసుక రీచ్ లను గుర్తించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నీరు తగ్గిన తర్వాత మోతే మండలంలో ఇసుక రీచ్ లు గుర్తిస్తారు. ఇది ఇలా ఉండగా ట్రాక్టర్ యజమానుల వివరాలను నమోదు చేస్తున్నారు. ట్రాక్టర్ యజమానులు రిజిస్ట్రేషన్ చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నారు. ఒక్కొక్క ట్రాక్టర్ కు 20 వేల చొప్పున డీడీలు చెల్లించి తమ వాహనాలను నమోదు చేసుకున్నారు. ఇసుక కావలసినవారు మన ఇసుక మన వాహనం వెబ్సైట్ లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో సీరియల్ ప్రకారం ట్రాక్టర్కు కేటాయించడమే కాకుండా వారి ఫోన్ నెంబర్కు ఇసుక నమోదు చేసుకున్న వ్యక్తి సమాచారం వెళ్తుంది. ఈ ప్రక్రియలో నమోదు చేసుకున్న వ్యక్తి ఇంటికి ఇసుక పంపించే తేదీ సమయం ప్రకారం ట్రాక్టర్ నిర్వాహకులు ఇసుకను చేర్చాల్సి ఉంటుంది. నూతన పాలసీతో అక్రమ ఇసుక రవాణా నియంత్రించడంతోపాటు స్థానికంగా తక్కువ ధరకు ఇసుక దొరికే అవకాశం కలుగుతుంది. ప్రభుత్వం కూడా అక్రమ ఇసుక వ్యాపారంపై ఉక్కు పాదం మోపే దిశగా అడుగులు వేస్తుంది. పోలీస్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఎక్కడికి అక్కడ గట్టిగా ఉంచి ఇసుక అక్రమ వ్యాపారాన్ని నియంత్రించడంతోపాటు నూతన విధానాన్ని అమలుపరిచేందుకు పేదలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది.

# నేడు యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం పర్యటన

**మొదటి పేజీ తరువాయి**

ఉదయం 10 గంటలకు ప్రెసిడెంట్ సూట్ నుంచి యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం దర్శనానికి బయల్దేరుతారు.ఉదయం 10 గంటల ఐదు నిమిషాల నుంచి 11 గంటల 15 నిమిషాల వరకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు .11 గంటల 20 నిమిషాలకు పుణ్యక్షేత్రం నుంచి తిరిగి ప్రెసిడెంట్ సూట్ కు చేరుకుంటారు.ఉదయం 11:30 నిమిషాల నుంచి మధ్యాహ్నం ఒంటిగంటల లోపు వైటిడిఏ ఆధ్వర్యంలో చేపట్టిన ఆలయ అభివృద్ధి పనులపై ప్రెసిడెంట్ సూట్ లో ప్రత్యేక సమీక్ష సమావేశం అధికారుల తోనిర్వహిస్తారు .మధ్యాహ్నం ఒంటిగంట మంచి ఒట్టిగంట ముప్పై నిమిషాల మధ్యకాలంలో భోజనం చేయనున్నారు. మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషాలకు యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలోని రెసిడెన్షియల్ సూట్ నుంచి వలిగొండ మండలం సంగెం గ్రామానికి రోడ్డు మార్గాన బయలుదేరుతారు. మధ్యాహ్నం రెండు గంటల పది నిమిషాలకు సంఘం గ్రామానికి చేరుకొని మధ్యాహ్నం మూడు గంటల వరకు భీమ లింగం కాలువను పరిశీలిస్తారు .మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పాదయాత్రగా మూసి నదిని సుమారుగా రెండున్నర కిలోమీటర్ల వరకు నడిచి పరిశీలిస్తారు .సాయంత్రం నాలుగు గంటల నుంచి నాలుగు గంటల 30 నిమిషాల వరకు ముఖ్యమంత్రి ధర్మారెడ్డిపల్లి కాల్వ నుంచి సంగెం నాగిరెడ్డిపల్లి మెయిన్ రోడ్డు వరకు సుమారుగా రెండున్నర కిలోమీటర్లు పాదయాత్ర రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తారు.సాయంత్రము నాలుగు గంటల 30 నిమిషాల నుంచి 5గంటల మధ్యకాలంలో ప్రత్యేక వాహనం మీద నుంచి రైతులను ఉద్దేశించి మాట్లాడుతారు .సాయంత్రం ఐదు గంటలకు సంగెం గ్రామం హైదరాబాదుకు రోడ్డు మార్గాన తిరిగి సీఎం బయలుదేరుతారు. సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు అధికార యంత్రంగం భద్రత ఏర్పాట్లను సిపి సారధ్యంలో ఏర్పాటు చేశారు .

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం దృష్టి పెట్టాలి




**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

**మిర్యాలగూడ, నవంబర్ 7 ప్రభాతవార్త**

ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ ప్రజల కోసం పనిచేస్తుందని, దేశంలో ప్రజా సంపదను కార్పొరేట్ వారికి అప్పచెపుతూ మత రాజకీయాలు చేస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం స్థానిక మార్కొండేయ ఫంక్షన్‌హాల్‌లో వేముల రామిరెడ్డినగర్, ఎండి మహిమూద్ ప్రాంగంలో పట్టణ 13వ మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలపై భారాలు మోపుతున్న మోడి పాలనకు ప్రజలు రాజకీయంగా చైతన్యవంతులై బుద్ది చెప్పాలన్నారు. అధికారంలోకి వచ్చి 11 మాసాలు అవుతున్నప్పటికీ హామీలు అమలు చేయడం లేదని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలని, మోడి ప్రజా వ్యతిరేక విధానాలను అణిచివేసే దమ్ము, ధైర్యం కేవలం కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు. సీనియర్ నాయకులు పాండు, అరుణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, అయూబ్, ఎండి అంజాద్, పరుశురాములు, వరలక్ష్మి, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే స్ఫూర్తితో విద్యార్థులకు నోట్స్ పంపిణీ



**మిర్యాలగూడ, నవంబర్ 7 ప్రభాతవార్త**

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) స్ఫూర్తితో తన తండ్రి జ్ఞాపకార్థం 150 మంది విద్యార్థులకు నోట్స్‌లు పంపినట్లు చేసినట్లు పట్టణానికి చెందిన వ్యాపారులు గుంటూరు చంద్రశేఖర్, శ్రీనివాస్, రామ్మోహన్, అరుణలు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఎం భాష్యానాయక్, ఉపాధ్యాయులు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, జానయ్యగౌడ్, అదిలక్ష్మి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# టేకు చెట్లను నరికిన వారిపై చట్టరీత్యా చర్యలు



**ఎన్ఎస్పీ డిఈ అమరేందర్‌రెడ్డి**

**నేరేడుచర్ల నవంబర్ 7 ప్రభాతవార్త**

నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని జాన్‌పహాడ్ మేజర్ కాలువపై టేకు చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎన్ఎస్పీ డిఈ అమరేందర్‌రెడ్డి అన్నారు. నేరేడుచర్ల మండలంలోని పత్తేపురం రెవిన్యూ శివారులో గల ఎన్ఎస్పీ కాలువపై గతంలో కళ్లెం బ్రదర్స్ హైడ్రో పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ పవర్ ప్లాంట్ యాజమాన్యం ఎన్ఎస్పీ కాలువ పరిధిలో టేకు చెట్లను పెంచడం జరిగింది. గత మూడు నెలల క్రితం ఈ పవర్ ప్లాంట్‌వారు ఎన్ఎస్పీ కాలువ పరిధిలో టేకు చెట్లను ఎన్ఎస్పీ అధికారులకు తెలియకుండా అనుమతి పొందకుండా టేకు చెట్లను కొందరి వ్యక్తులకు అమ్ముకోవడం జరిగింది. ఆ టేకు చెట్లను నరికి తీసుకు వెళుతుండగా కొందరు వ్యక్తులు ఎన్ఎస్పీ అధికారులతో పాటు ఫారెస్ట్ అధికారులు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎన్ఎస్పీ డిఈ అమరేందర్‌రెడ్డి ఫారెస్ట్ రేంజ్ అధికారి ఆనందర్‌రెడ్డి ఎన్ఎస్పీ ఫారెస్ట్ అధికారులతో గురువారం పవర్ ప్లాంట్ పక్కనే ఉన్న ఎన్ఎస్పీ కాలువపై నరికిన టేకు చెట్ల ప్రదేశాన్ని పరిశీలించారు. ఎన్ఎస్పీ పరిధిలో ఉన్న టేకు చెట్లను ఎని న్నంటిని నరికారో నరికిన మొదలు ఆధారంగా గుర్తించామని ఎన్ఎస్పీ డిఈ అమరేందర్‌రెడ్డి తెలిపారు. తమకు తెలి యకుండా ఎన్ఎస్పీ భూమిలో ఉన్న టేకు చెట్లను అమ్ముకున్న పవర్ ప్లాంట్ యజమానితోపాటు వాటిని కొనుగోలు చేసిన వ్యక్తులపై ఉన్నతాధికారులకు తెలియజే స్తామని వారి ఆదేశాల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరిశీలించిన వారిలో ఇరిగేషన్ ఏఈ సతీష్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మల్లేష్, బీట్ ఆఫీసర్ ప్రదీప్‌రెడ్డి, ఎన్ఎస్పీ ఫారెస్ట్ సిబ్బంది ఉన్నారు.

# హాస్టళ్లను తనిఖీ చేసిన ఎంఇఓ బాలునాయక్



**మిర్యాలగూడ, నవంబర్ 7 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలోని ఎస్సీ ఎస్టీ బాలికల హాస్టళ్లను గురువారం మిర్యాలగూడ మండల విద్యాధికారి లావూరి బాలునాయక్ అకస్మికంగా తనిఖీ చేశారు. పెంచిన డైట్ చార్జీలకు అనుగుణంగా విద్యార్థులకు మెనూ అందుతుందా లేదా అన్నా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) సూచన మేరకు తనిఖీ చేసిన బాలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు సావిత్రి, సంధ్యారాణిలున్నారు

# నల్గొండ లో స్పెషల్ డ్రైవ్ (నాఖా బంధీ)



యాంటీ నార్కోటిక్ స్నిపర్ డాగ్ తో ఆకస్మిక తనిఖీలు

29 పెట్టి కేసులు,

16 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు

సరైన పత్రాలు లేని పద్నాలుగు వాహనాలు సీజ్

**నల్లగొండ నవంబర్ 7 ప్రభాతవార్త** నల్గొండ జిల్లా ఎస్. పి శరత్ చంద్ర పవార్ గారి ఆదేశానుసారం, నల్గొండ డి. ఎస్. పి కె శివరామ్ రెడ్డి సూచనల మేరకు బుధవారం రాత్రి నల్గొండ వన్ టౌన్, టూ పోలీస్ స్టేషన్ పరిధిలో నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి , నల్గొండ టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డానియేల్ ఆధ్వర్యంలో నల్గొండ వన్ టౌన్ టూ టౌన్ ఎస్ఐ లు, సిబ్బంది జిల్లా స్పెషల్ పార్టీ సిబ్బంది అంతా టీంలు గా ఏర్పడి నల్గొండ వన్ టౌన్, టూ టౌన్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వ్యక్తులని పట్టుబడి చేసి వారిపై పెట్టి కేసులు నమోదు చేశారు. తాగి వాహనాలు నడుపుతున్న వారిని పట్టుబడి చేసి వారిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. తదుపరి, నెంబర్ ప్లేట్లు లేకుండా, వాహణాలకి సరైన పత్రాలు లేకుండా ఉన్న వారిని పట్టుబడి చేసి వాటిని సీజ్ చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో మొత్తం గా 29 ఈ పెట్టి కేసులు, 16 డ్రంకెన్ డ్రైవ్ కేసులు, సరైన పత్రాలు లేని 14 వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేశారు.



# పిఏపల్లి లక్కీ వైన్స్ లో కల్తీ మద్యం అమ్మకాలు పై పరిశీలన

... నిర్ధారణ పరీక్షలు బెల్ట్ షాపులకు


..10 అదనం అమ్మకాలు

..నిర్వాహకులపై కేసు నమోదు

రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ ఎక్సేంజ్ సీఐ నాగరాజు

**పెద్ద అడిశర్లపల్లి 07నవంబర్ ప్రభాతవార్త:** పిఏపల్లి మండల కేంద్రంలోని లక్కీ వైన్స్ లో కల్తీ మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు సమాచారం తెలుసుకోని తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ ఎక్సేంజ్ సిఐ నాగరాజు గురువారం నాడు ఆకస్మిక తనిఖీ చేయడంతో పాటు వైన్స్ లో మద్యం శాంపిలను తీసుకొని పరిశీలించడంతో పాటు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఏపల్లి మండలంలోని పలు గ్రామాలలోని బెల్ట్ షాపులలో మద్యం దుకాణాలను తనిఖీ చేయడంతో పాటు వారిని విచారించగా పిఏపల్లి మండల కేంద్రంలో లక్కీ వైన్స్ నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకంటే పది రూపాయలు బెల్ట్ షాపుకు అదనంగా అమ్మకాలు చేస్తున్నట్లు గ్రామాలలో ని క్షేత్రస్థాయిలో బెల్ట్ షాపు నిర్వాహకులు తెలిపినట్లు ఆయన తెలిపారు, అనంతరం మండల కేంద్రంలో ఉన్న లక్కీ వైన్స్ లోని వారు నిర్వహిస్తున్న రిజిస్టర్లను మరియు ఫుల్ బాటిల్ నుంచి మద్యాన్ని శాంపిల్ గా తీసుకొని పరిశీలించి పరీక్షలు నిర్వహించారు, అంతేకాకుండా వైన్ షాప్ కు వచ్చే ప్రజలను లక్కీ వైన్స్ నిర్వహణపై విచారణ చేయడం జరిగిందని ఆయన తెలిపారు, మద్యం షాప్ లో ఎలాంటి కల్తీ మద్యం అమ్మకాలు లేవు అని వారు తెలిపారు, గ్రామాలలో విచారించగా ప్రతి బాటిల్ పైన అదనంగా పది రూపాయలను తీసుకుంటున్నట్లు బెల్ట్ షాప్ నిర్వాహకులు తెలిపారు, వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని వారు అన్నారు, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు అదనంగా తీసుకున్నట్లయితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు






# నేరాలు-దారుణాలు

## పిడిఎస్ బియ్యం కేసులో 14 రోజులు శిక్ష విధించిన కోర్టు

*మాడుగులపల్లి,నవంబర్ 7 ప్రభాతవార్త :*



మాడుగులపల్లి, మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు ప్రభుత్వం అందించే ఉచిత పిడిఎస్ బియ్యం ను, పేదల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి, సొమ్ముచేసుకుంటున్న వ్యాపారి సన్నిధి రమణయ్యను మాడుగులపల్లి పోలీస్ స్టేషన్ లో నమోదైన పిడిఎస్ కేసులో, బుధవారం నాడు కోర్టుకు పంపగా కోర్టు నిందితునికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు, మాడుగులపల్లి ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైనా పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసిన,అక్రమ వ్యాపారం చేసిన చట్టపరమైన చర్యలుంటాయని తెలియచేశారు.

## రాష్ట్రస్థాయి అండర్ 19 ఖోఖో పోటీలకు సింగం నందిని ఎంపిక

*మాడుగులపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త :*



68వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్ ) అండర్ 19 పోటీలకు జరిగిన సెలక్షన్స్‌లో కన్నెకల్ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న కన్నెకల్ గ్రామానికి చెందిన సింగం నందిని ఎంపికైనట్లు,నవంబర్ 8నుంచి 10 తారీఖులలో సికింద్రాబాద్‌లోని వెస్లీ జూనియర్ కళాశాల జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనందున పాఠశాల ప్రధానోపాధ్యాయులు నన్నూరు నాగిరెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయుడు యుగంధర్ రెడ్డి, ఉపాధ్యాయులు కార్లో, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమేష్,శ్యాం సుందర్, మల్లయ్య, సరస్వతిలు అభినదించారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే


*మాడుగులపల్లి, నవంబర్ 07 ప్రభాతవార్త :*

మండలంలోని చిరుమర్తి బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మహమ్మద్ సలీం తండ్రి అయిన మహమ్మద్ జానీ మియా (75) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మరణించగా, స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్‌రావు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఎం.డి మోసిన్ అలీ,మాజీ రైతుబంధు సమితి అధ్యక్షుడు మిరియాల మధుసూదన్ రావు, మాజీ సర్పంచ్‌లు వెంకటాచారి, అఫ్జల్ నాయకులు నక్క సైదులు, కుమ్మరి సందీప్, నాగాచారి రహీం,హైమద్,సత్తిరెడ్డి, భరత్ శంకరాచారి,శ్రీను తదితరులు ఉన్నారు.



## 12వ వార్డులో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 7:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, అర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా గురువారం హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమనరేందర్, మున్సిపాల్ కమీషనర్ రామదుర్గారెడ్డి అదేశాల మేరకు 12వ వార్డులో సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు, వార్డులో ఎన్ని కుటుంబాలు ఉన్నాయో వివరాలు నమోదు చేసుకొని ఇంటంటికి సర్వే నమోదు స్టిక్కర్‌ను అంటించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, మున్సిపాల్ మేనేజర్ ఎండీ రషీద్, మున్సిపాల్ అదికారులు ఉమర్, అక్బర్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

*పెద్దవూర, నవంబర్ 6 ప్రభాతవార్త:*

రైతుల, పశుపోషణ దారులు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ డా. నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పోతునూరు గ్రామంలో గోపాల మిత్ర పరిధిలోని సంగారం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహాకారంతో మేలు జాతి దూడల ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దీర్ఘకాలికంగా గర్భందాల్చని పశువులను గుర్తించి తగిన చికిత్స చేయడం జరిగిందని తెలిపారు. ఎదలో ఉన్న వాటికి కృత్రిమ గర్భధారణ చేశామని అన్నారు. దూడలకు నట్ట నివారణ మందులు అందజేయడం జరిగిందని తెలిపారు. రైతులకు కృత్రిమ గర్భధారణ, మేలు జాతి దూడల ప్రదర్శన పాడి పశువులపై అవగాహన కల్పించామని పేర్కొన్నారు. అదేవిధంగా విటమిన్ ఇంజక్షన్‌లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పాలదిగుబడిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నడ్డి బాలరాజు యాదవ్, గోపాల మిత్రలు గాలి లింగారెడ్డి, సతీష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సమైక్య కార్యాలయం ముందు పొదుపు సంఘం మహిళల ధర్నా

**అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**మునగాల నవంబర్ 6 ప్రభాతవార్త** పొదుపు సంఘం మహిళల పట్ల మునగాల విబికే అనుసరిస్తున్న ఆగడాలను నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలోని స్థానిక మండల సమైక్య కార్యాలయం నందు మునగాల గ్రామానికి చెందిన సాయిబాబా పొదుపు సంఘం మహిళలు ధర్నా నిర్వహించిన సంఘటన చోటుచేసుకుంది, సంఘం సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మునగాల గ్రామానికి చెందిన సాయిబాబా సంఘం సభ్యులు గతంలో మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు నందు రుణాలు తీసుకుని పూర్తిస్థాయిలో చెల్లించడం జరిగింది, తిరిగి మరల 10 మంది సభ్యులు రుణాల తీసుకున్నందుకు సిద్ధంకాగా వివి కే సామ్రాజ్యం సాయిబాబా సంఘం వారికి రుణాలు మంజూరు కాకుండా బ్యాంకు వారికి ఇవ్వవలసిన ఎంసీబీ ధ్రువీకరణ ఇవ్వకుండా అడ్డుపడుతూ గత నెల రోజులుగా సంఘం మహిళల్ని తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తుండడంతో వారందరూ నేడు మహిళా సమైక్య కార్యాలయం ముందు ధర్నాకు దిగడం జరిగిందని ఆరోపించారు ఇటి విషయాన్ని తెలుసుకున్న సంఘ బంధం విబికే సామ్రాజ్యం హుటాహుటిన మహిళా సమైక్య కార్యాలయానికి చేరుకోగా సాయిబాబా సమభావన సంఘం గ్రూపు మహిళలకు మరియు విబికే సామ్రాజ్యానికి మధ్య తీవ్రవాగ్వాదం చోటుచేసుకుంది, ఈ సందర్భంగా సంఘం మహిళలు పలువురు మాట్లాడుతూ, మునగాల గ్రామంలో విబికే ఆగడాలు మితిమీరి పోతున్నాయని మేము పూర్తిస్థాయిలో తీసుకున్న రుణం చెల్లించినప్పటికీ గత నెల రోజులుగా మాకు కొత్త రుణం మంజూరు కాకుండా అడ్డుపడుతూ మమ్మల్ని తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తుందని శ్రీనిధి రుణాలకు సంబంధించి అధిక వడ్డీలు వసూలు చేస్తూ కట్టిన డబ్బులకు రసీదులు కూడా ఇవ్వకుండా తమ సంఘానికి సంబంధించిన రికార్డులు తన దగ్గరే ఉంచుకొని తాము నెలనెలా కట్టిన డబ్బులకు సంబంధించిన వివరాలను రికార్డు నందు నమోదు చేయకుండా రసీదులు ఇవ్వకుండా అదనపు వసూళ్లకు పాల్పడుతూ అక్రమాలకు తెరలేపుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు,



డబ్బులు కమిషన్ రూపంలో ఇచ్చిన వారికే రుణాలు మంజూరు చేయిస్తూ డబ్బులు లంచం ఇవ్వని వారికి రుణాలు మంజూరు చేయకుండా పలువురు గ్రూప్ సభ్యుల్ని ఇబ్బందుల గురి చేస్తుందని వారు ఆరోపించారు, సంబంధిత కార్యాలయంలో బాధ్యతగల సిబ్బంది కూడా విధులు నిర్వహించడంలో అలసత్వం వహిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. సమయపాలన హాజరు కాకపోవడంతో పాటు సంబంధిత అధికారి జాడ లేని పరిస్థితి నెలకొన్నది ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు వెలుగు ఆఫీస్ అవినీతినమలపై విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు

# అవగాహనతోనే క్యాన్సర్ నివారణ



*నడిగూడెం, నవంబర్ 7, ప్రభాతవార్త.*

గురువారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవ సందర్భంగా నడిగూడెం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా నడిగూడెం పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్ గారు మాట్లాడుతూ క్యాన్సర్ పై అవగాహనతో మాత్రమే క్యాన్సర్ ను నివారించవచ్చు అన్నారు, క్యాన్సర్ ఏ విధంగా వస్తుందో కారణాలు తెలుసుకొని, క్యాన్సర్ ను మొదటి దశలోనే గుర్తించడం వలన చికిత్స ను సులభతరం చేయవచ్చని అన్నారు. ముఖ్యంగా ప్యాకేజీ ఫుడ్, ప్లాస్టిక్/ డిస్పోజల్ ప్లేట్లు, కవర్లు, గ్లాసులలో ఆహారాన్ని తీసుకోవడం ద్వారా,పొగాకు వాడకం ద్వారా, బయట ఆహారాన్ని తీసుకోవద్దని, బయటి ఆహారంలో రంగులు, టేస్ట్ సాల్ట్ మొదలగు వాటి వలన, నిలువచేసిన ఉంచిన ఆహార పదార్థాల ద్వారా, నాన్ స్టిక్ మరియు అల్యూమినియం పాత్రలలో వంటలు చేయడం ద్వారా, కల్తీ పాల ప్యాకెట్ల ద్వారా, క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. శరీరంలో అనుకోకుండా జరిగే మార్పులు,ఆకస్మాత్తుగా బరువు తగ్గడం,ఏర్పడే కంతులను ముందుగా అను మానించి పరీక్షించి క్యాన్సర్ అవునో కాదో త్వరగా నిర్ధారించు కోవాలన్నారు. ప్రతి నలుగురి లో ఒకరు, 17 మందిలో ఒకర ఊపిరితిత్తుల క్యాన్సర్ ద్వారా మరణిస్తున్నారన్నారు. 2040 వరకు 80 శాతం జనాభా కు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని సర్వేలో తేలిందని తెలిపారు, మగ వారిలో లంగ్ కాన్సర్, ఆడ వారిలో సర్వయికల్, బ్రెస్ట్ కాన్సర్ సాధారణంగా వస్తున్నాయన్నారు, కావున ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు ప్రజలు క్యాన్సర్ పై అవగాహన పెంచుకొని క్యాన్సర్ రాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కోరారు. ప్రతి మంగళవారం త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా ఇతర పరీక్షలతో పాటు క్యాన్సల్ స్క్రీనింగ్ కూడా డాక్టర్ గారిచే నిర్వహించబడుతుంది, కావున 30 సంవత్సరాల పైన మహిళలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రాణి గారు, స్టాఫ్స్ నర్స్ నాగలక్ష్మి, గురుకుల పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పల్లె దవాఖాన సిబ్బంది హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి ఏఎన్ఎం సుజాత, ఆశాలు సునిత శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

*కోదాడ,నవంబర్7, ప్రభాతవార్త :*

రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు అయి సంవత్సరం గడుస్తున్నా పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య వాపోయారు. గురువారం స్థానిక పెన్షనర్ సుభవన్లో సంఘం జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వం ఐదు డిఏలు ఇవ్వాల్సి ఉండగా ఒక డిఏ మంజూరు చేసి అది కూడా 17 వాయిదాలలో ఇస్తాననడం చాలా బాధాకరం అన్నారు.నగదు రహిత వైద్య సేవలు అందించడంతో పాటు కమ్యూటేషన్ పెన్షన్ 135 నెలలకు తగ్గించాలనే రెండు ప్రధాన సమస్యలపై రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ప్రభుత్వంపై పోరాడేందుకు పెన్షనర్లు సిద్ధంగా ఉండాలన్నారు. 1వ తారీకు పెన్షన్ ఇవ్వడం తప్ప ప్రభుత్వం తమ ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి శరత్ బాబు,ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, సుబ్బయ్య,కోదాడ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు,రఘు వరప్రసాద్, హమీద్ ఖాన్, పొట్ట జగన్మోహన్ రావు,విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.




# దళారుల పాలు అవుతున్న ధాన్యం

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన దాన్యం దళారుల పాలవుతోంది.రైతులకు ధర తక్కువ చెల్లించి కొంతమంది వ్యాపారులు నిలువునా దోచుకుంటున్నారు.పచ్చివడ్ల పేరుతో తక్కువ ధర చెల్లించి రైతులను మోసం చేస్తున్నారు.పండించిన పంటను విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన తూకం వేయకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో ఐకెపి,కో ఆపరేటివ్ సొసైటీల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.రైతులు కొనుగోలు కేంద్రాలలో దాన్యాన్ని పోసినా తూకం వేయడం ప్రారంభించక పోవడంతో రైతులు ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకుంటున్నారుకంద్రంలో పోసి రోజుల తరబడి వేచి చూడడమెందుకని ఎక్కువ మంది రైతులు పచ్చిదాన్యాన్నే ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారు ప్రైవేట్ వ్యక్తులకు 1800 నుండి 2050 రూపాయ లకు విధి లేక వారికి అమ్మాల్సి వస్తుందని దానివల్ల నష్ట పోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, తొందరగా కొనుగోళ్ల ప్రారంభించి రైతులు నష్టపోకుండా చూడాలని కోరుతున్నారు.

## కోదాడ




# ఇంటర్ వృత్తి విద్య కోర్సు విద్యార్థుల క్షేత్ర ప్రదర్శన

*నడిగూడెం, నవంబర్ 7, ప్రభాతవార్త*



నడిగూడెం కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న విద్యార్థులు ఆన్ దా జాబ్ ట్రైనింగ్ లో భాగంగా గురువారం నడిగూడెంలోని 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం పనితీరును పరిశీలించారు .ఉపకేంద్రానికి సరఫరా అవుతున్న విద్యుత్తు అక్కడి నుండి గ్రామాలకు చేస్తున్న సప్లై పరికరాల గురించి అధ్యయనం చేశారు. వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న ప్రతి విద్యార్థి రెండు నెలలపాటు ఓజేటి కార్యక్రమం లో భాగంగా క్షేత్రస్థాయిలో తాము చదువుతున్న కోర్సులకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ పొందాల్సి ఉందని విద్యార్థులు అందరూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డి విజయ నాయ క్ కోరారు. విద్యార్థుల క్షేత్ర ప్రదర్శనను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎం ఎల్ టి, ఎం పి హెచ్ డబ్ల్యు కోర్సు విద్యార్థులు స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో వృత్తి విద్యా కోర్సుల అధ్యాపకులు కే శ్రీధర్ ,సిహెచ్ కృష్ణ ,బీ మహేష్ ,డి వీరన్న మదార్, నగేష్ ,ధనుంజయ్ నాగరాణి, హేమ ,శైలజ ,మని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపర్నెంట్ విద్యాసాగర్ ల్యాబ్ టెక్నీషియన్ సైదులు సిబ్బంది విద్యార్థులకు వివరించారు.

# భక్తి భావాన్ని చాటుకున్న అయ్యప్ప స్వాములు

*నడిగూడెం, నవంబర్ 7, ప్రభాతవార్త.*



మండలంలోని రామాపురం గ్రామంలో బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి మహా పడిపూజ సందర్భంగా ఏర్పాటు చేసిన అగ్నిగుండంపై అయ్యప్ప స్వాములు నడిచి తమ భక్తిని చాటుకున్నారు. అయ్యప్ప స్వామి పుట్టినరోజు బుధవారం కావడంతో బుధవారం రాత్రి అగ్ని గుండం తొక్కటం ఎంతో పుణ్యంతో సమానమని అయ్యప్ప స్వాములు తెలిపారు. అగ్నిగుండంలో సుమారు వెయ్యి మంది స్వాములు పాల్గొన్నారని నిర్వా హకులు తెలిపారు.మహా పడిపూజలో చుట్టుపక్కల గ్రామాల నుండి అయ్యప్ప స్వాముల తో పాటు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

*నడిగూడెం, నవంబర్ 7, ప్రభాతవార్త*



నడిగూడెం మండలంలో నేడు ఉదయం 10 గంటలకు వల్లాపురం గ్రామంలో నడిగూడెం పిఏసిఎస్ నిర్మించిన గోడౌన్ ప్రారంభం,11 గంటలకు సిరిపురంలో గల శ్రీ రంగనాయక స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారం,12 గంటలకు కాగిత రామచంద్రపురంలో అంగన్వాడి భవన శంకుస్థాపన,ఐకెపి కేంద్రం ప్రారంభ కార్యక్రమాలలో కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొంటారని మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.పై కార్యక్రమాలకు పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# జమిలీ ఎన్నికలకు సిపిఐ(ఎం) వ్యతిరేకం

### : సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్

*సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 7 ప్రభాతవార్త*

జెమిలీ ఎన్నికలకు సిపిఎ పూర్తిగా వ్యతిరేకమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో దోడ వినోద్‌రెడ్డి ప్రాంగణంలో గుంటోజు శ్రీనివాసచారి అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ మండల 8వ మహాసభలకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక అంటూ బిజెపి రాష్ట్రాల హక్కులను హరించే విధంగా కుట్ర పన్నుతుందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, కార్మికుల రాజ్యాస్థాపన, కమ్యూనిస్టుల ప్రధాన లక్ష్యమన్నారు. మతం పేరుతో దేశ ప్రజలను విచ్ఛిన్నం చేసి అశాంతికి కారణమౌతుందన్నారు. ప్రమాదకరమైన బిజెపిని గ్రామాల్లోకి రానివ్వవద్దన్నారు. దేశ వ్యాప్తంగా 14 వేల కోట్ల మంది నిరుద్యోగులు ఉన్నారని, వారికి ఉపాధి కల్పించడంలో బిజెపి విఫలమైందన్నారు. ఉపాధి లేక యువత మద్యం, మత్తులకు అలవాటు పడుతున్నారన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో 18 శాతం చమురు ధరలు తగ్గినా దేశంలో పెట్రో ధరలను తగ్గించడం లేదన్నారు. రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డికి ఆదాని రూ.వంద కోట్లు ఇవ్వడం వెనుక రూ.2400 కోట్ల కథ ఉందన్నారు. ఆదాని 4 పరిశ్రమల స్థాపన కోసం చేసుకున్న ఒప్పందంలో బాగంగానే రామన్నపేట మండలంలో అంబుజ



సిమెంట్ పరిశ్రమ ఒకటన్నారు. మూసీ సుందరీకరణ వెనుక పెద్దల ప్రయోజనం దాగి ఉందన్నారు. ముందుగా మహాసభల ప్రారంభ సూచికంగా ఆ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన ప్రధాన కార్యదర్శి ఏచూరీ చిత్ర పటానికి జహాంగీర్ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ నాయకులు కొండమడుగు నర్సింహ, జక్కిడి నర్సిరెడ్డి, దోనూరి నర్సిరెడ్డి, సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి, దొంతగాని పెద్దులు, అయితరాజు గాలయ్య, మల్లేపల్లి లలిత, పిట్ట రాములు, చింతకాయల నర్సింహ, ముత్యాలు, గుండు నర్సింహ, రాచకొండ కృష్ణ, శివశెట్టి లాలయ్య, దొంతగోని అమరేందర్ తదితరులున్నారు.

## కుల గణన సర్వేకు ప్రజలు సహకరించాలి

### : స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్



**చౌటుప్పల్, నవంబర్ 7 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల, సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ కటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ కోరారు. గురువారం పట్టణంలో చేపట్టిన కుల గణన ఇంటింటి సర్వే వివరాలను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వేను పారదర్శకంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ఇతర మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులు ప్రారంభం

*చౌటుప్పల్, నవంబర్ 7 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలో రాజకీయాలకు అతీతంగా అన్ని వార్డులను సమూల అభివృద్ధి కోసం పాటుపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక 19వ వార్డులో పీర్లకొట్టం పక్కన నూతనంగా నిర్మిస్తున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువ నిర్మాణ పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్‌తో కలిసి ఆయన గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులున్నారు.

# కుల గణన దేశానికే రోల్ మోడల్

### : బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్
### కుల గణనలో బిఆర్ఎస్, బిజెపిల వైఖరి స్పష్టం చేయాలి
### కుల గణనకు బిసిలు అందరూ సహకరించాలి



**చౌటుప్పల్, నవంబర్ 7 ప్రభాతవార్త** కుల గణన దేశానికే రోల్ మోడల్ కావాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం ఆయన చౌటుప్పల్‌లో విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 నుంచి నిర్వహించతలపెట్టిన కుల గణన సర్వేను స్వాగతిస్తున్నామన్నారు. కుల గణనలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1.17 కోట్లకు పైచిలుకు కుటుంబాలు ఉన్నాయన్నారు. కులాల వారీగా జాబితా లేకపోతే బీసీలకు కోటా దక్కదని తెలిపారు. బిసి కుల గణన జరగకుండా బిజెపి నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్; బిజెపి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిలు కుల గణనపై వారి వైఖరిని తెలపాలన్నారు. డికె.అరుణ, రాజాసింగ్, బండి సంజయ్, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి లాంటి వారు కుల గణన దేనికోసమని అడుతున్నారని, వారి వైఖరిని కుల గణనకు వ్యతిరేకంగా ఉందన్నారు. ఇప్పటికైనా బిజెపి నాయకులు, బిఆర్ఎస్ నాయకులు తమ వైఖరిని స్పష్టం చేయాలన్నారు. లేని పక్షంలో ఎన్నికల సమయంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. నాటి అద్వానీ, మండల కమిషనకు వ్యతిరేకంగా పోరాటం చేశారని, బిసిలకు రాజకీయంగా చైతన్యం ఉంది అన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలు 2014లో నిర్వహించారని, పదేళ్ల తర్వాత బిసిల జనాభా గణనీయంగా పెరిగిందన్నారు. బిసి కుల గణన జరుగకుండా అగ్ర కులాలు కుట్రలు పన్నుతున్నాయని, వాటిని సంఘటితంగా ఎదుర్కోవాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలకు బిసిల 60 శాతం మద్దతు అవసరం ఉందన్నారు. కుల గణనకు కాంగ్రెస్ పార్టీ టోల్‌ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్ల పైన ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించి సిఎం, సిఎస్ లాంటి వారు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. సమగ్ర కుల గణన సర్వేకు బిసిలు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపిపి బొంగు జంగయ్యగౌడ్, బిసి యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్‌గౌడ్, బిసి యువజన సంఘం జిల్లా కార్యదర్శి చిలువేరు శ్రీనివాస్, వెంకటేశం, సతీష్, నరేష్, భరత్, సాయి, నవీన్, పవన్ తదితరులున్నారు.

## రాష్ట్రస్థాయి కథల పోటీల్లో "మార్పు" కథారచన ఎంపిక

*చిట్యాల రూరల్, నవంబర్ 07, ప్రభాతవార్త :*



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్తు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు కథ, వచనకవిత, పద్యకవిత, చిత్రలేఖన విభాగాల్లో ఇటీవల నిర్వహించిన పోటీల్లో చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని **కంకల శిరీష** కథల విభాగంలో "మార్పు" అనే శీర్షికతో వ్రాసి పంపించిన కథా రచన అత్యుత్తమ కథగా ఎంపికైందని ఆపాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు మాసారం శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15న హైదరాబాద్ అబిడ్స్ లోని తెలంగాణ సారస్వత పరిషత్తు డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగే బాలల సాంస్కృతికోత్సవంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు, జ్ఞాపికలను నిర్వాహకులు అందజేయనున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయి కథా పోటీలకు ఎంపికైన శిరీషను పాఠశాల తెలుగు భాషోపాధ్యాయురాలు ఉప్పల పద్మ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు అభినందించారు

## పారదర్శకంగా కుల గణన చేపట్టాలి

### : మండల ప్రత్యేక అధికారి జైపాల్‌రెడ్డి


*సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 7 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలంలో చేపట్టబోయే కుల గణన సమగ్ర సర్వేను పారదర్శకంగా చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి జైపాల్‌రెడ్డి సూచించారు. నారాయణపురం, కొత్తగూడెం గ్రామల్లో గురువారం చేపట్టిన స్టిక్కరింగ్ కార్యక్రమాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం కుల గణనపై ఎంపిడిఓ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎంఇఓ, ఎపిఎస్ఓ తదితరులున్నారు.

## ఘనంగా గోశిక కిష్టయ్య రాజయోగి 12వ వార్షికోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, నవంబర్ 7 ప్రభాతవార్త** చౌటుప్పల్‌లో శ్రీమాద్రామడుగు శివరామ దీక్షిత అచలానంద రాజయోగాశ్రమంలో శ్రీ భుమానంద గోశిక కిష్టయ్య రాజయోగి 12వ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ, అఖండ దీపారాధన, ధ్వజారోహణం, గురుదేవుల పూజ వార్షికోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో పిఠాధిపతులు గోశిక అంజయ్య, వనం వెంకటేశం, గోశిక లక్ష్మమ్మ, గోశిక విఠలేశ్వర్, గోశిక బాలరాజు, గోశిక బావనారుషి, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, మార్కండేయ దేవాలయం అధ్యక్షులు గోశిక నర్సింహ, పోలోజు రాజు, గోశిక భాస్కర్, మురళి, చంద్రయ్య, యాదగిరి, నాగయ్య, సత్తయ్య, నరిసంహ, వర్కాల రాజు, లత, కల్పన, అనిత, సరిత, దివ్య, దేవకమ్మ, ప్రమీల, అండాలు, బాలక్రిష్ణ, యాదగిరి, భిక్షపతి, నరహరి, బాతరాజు సత్యం, బడుగు క్రిష్ణ, జయరాం తదితరులున్నారు.



# పేదలకు కష్టజీవులకు నిరంతరం ఎర్రజెండా అండ

మర్రిగూడ,7నవంబర్,ప్రభాతవార్త:

పేదలకు కష్టజీవులకు నిరంతరం ఎర్రజెండా అండగా ఉంటుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.గురువారం మర్రిగూడ మండల 8వ మహాసభల్లో పాల్గొని మాట్లాడుతూ నిరంతరం కష్టజీవుల, అన్ని వర్గాల ప్రజల పక్షాన వారి హక్కుల సాధనకై ఎర్రజెండా పోరాడు తుందని అన్నారు.కార్మిక,ఉద్యోగ,ఉపాద్యాయుల హక్కుల పరిరక్షణకు సిపిఐ అండగా నిలుస్తుందని అన్నారు.పట్టణ ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు,స్థానిక సంస్థలకు నిధులు కేటాయంచి అభివృద్ధి చేసేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఎర్రజెండా ఒత్తిడి తెచ్చిందన్నారు.ప్రజల సంక్షేమం కోసం నికరంగా అభివృద్ధితోపాటు ,సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ సిపిఐ ఎం ముందుకు వెళుతుందన్నారు.గత ప్రభుత్వంలా కాకుండా తెలంగాణలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అన్నారు.రైతులందరికీ రుణమాఫీ,రైతుభరోసా నిధులు విడుదల చేయాలని, రైతుభీమా వర్తింపజేయాలని కౌలు రైతుకు,వ్యవసాయ కార్మికులకు 12వేలు, మహిళలకు 25వేలు చెల్లించాలని,ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీ కార్పొరేషన్‌లకు అధిక నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఇప్పటికైనా సర్వే అనంతరం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు




అందరికీ వచ్చేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు నాంపల్లి చంద్రమౌళి,మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, కెవిపిఎస్ రాష్ట్ర కమిటి సభ్యులు బోట్ట శివకుమార్,మండల కమిటీ సభ్యుడు నీలకంఠం రాములు,కొట్టం యాదయ్య,చెల్లం ముత్యాలు,వెంకటయ్య,దామెర లక్ష్మమ్మ,సెలవోజు రామలింగాచారి,మల్‌రెడ్డి నరసింహారెడ్డి,నారోజు అంజయ్యచారి, అలివేలు,తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

...సామాజిక న్యాయ సాధనే లక్ష్యంగా ప్రభుత్వం



**త్రిపురారం,7నవంబర్,ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక,ఆర్థిక,విద్య,రాజకీయ కుల గణన సమగ్ర సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బంధీగా నిర్వహించాలని తహసీల్దార్ గాజుల ప్రమీల అన్నారు.ఈ నెల 6నుండి 18 వరకు నిర్వహించే సమగ్ర కుటుంబ సర్వే పనుల్లో భాగంగా గురువారం మండలంలోని పెద్దదేవులపల్లి,బాబుసాయిపేట గ్రామాలలో నిర్వహిస్తున్న ఇంటింటి నెంబరింగ్ పనులను పరిశీలించి ఎన్యుమరేటర్‌లకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎంఈవో రామావత్ రవినాయక్‌తో కలిసి ఆమె మాట్లాడుతూ ఇంటి, ఆస్థిపన్నుల రిజిస్టర్ ప్రాతిపదికన రూపొందించిన మ్యాప్ ప్రకారం చేపట్టే సర్వేలో భాగంగా 8వ తేదీలోగా నెంబరింగ్ పనులు పూర్తి చేయాలన్నారు.ఎన్యుమరేటర్‌లు తమకు కేటాయించిన గృహాలను విధిగా సందర్శించి స్టిక్కరింగ్ చేయాలన్నారు.ప్రతి ఈబిలో చేపట్టే సర్వే పనులను సంబందిత సూపర్వైజర్లు పరిశీలించి తప్పులు లేకుండా చూడాలన్నారు.9వ తేదీనుండి పూర్తి స్థాయిలో సర్వే పనులు నిర్వహించనున్నందున సర్వే సిబ్బందికి అవసరమైన ద్రువపత్రాలను అందుబాటులో ఉంచుకుని వారికి పారదర్శకమైన సమాచారం ఇచ్చి సహకరించాలన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

మద్దిరాల, నవంబర్ 7 ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్‌పాక అబ్బయ్య తల్లి పగిండ్ల ఐలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేవారు. గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, ఆదేశాల మేరకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటానని మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు వల్లపు రమేష్ వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా క్వింటాళ్లున్నర బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర నాయకులు మాజీ గ్రామశాఖ అధ్యక్షులు అచ్చా లక్ష్మయ్య, గ్రామశాఖ ఉపాధ్యాక్షుడు మందుల వెంకన్న, భూతం చలంవల్లపు అవిలయ్య, గజ్జి



యాకయ్య, భూతం లింగయ్య, బిఎల్.మూరగుండ్ల వీరయ్య, పాక లింగయ్య, వర్రె లింగయ య్య, పాక రవి, మల్యాల భరత్, బత్తుల ఏసోబు, రాంపాక వెంకన్న, రాంపాక పురుషోత్తం, రాంపాక రవి పాల్గొన్నారు.

## భార్య జ్ఞాపకార్థం విద్యార్థులకు ఆర్థిక చేయూత

నార్కట్‌పల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త



నల్లగొండ వాస్తవ్యులు కడారు లక్ష్మారెడ్డి తన భార్య కీ॥శే॥కడారు సునంద జ్ఞాపకార్థం మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంలో అవసరం అర్హత కలిగిని ముగ్గురు విద్యార్థులకు రూ.3000/- చొప్పున ఆర్థిక సహాయం అంద జేయడంతో పాటు విశ్వవిద్యాలయానికి ఐదు సిమెంటు బెంచీలను బహుకరించారు. గురువారం ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేను కలిసి ఎంజియు కామర్స్ విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకాలను బహుకరించారు. ఆయన దాతృత్వం పట్ల విసి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కామర్స్ విభాగం అధ్యాపకులు ఆచార్య ఆకుల రవి, అడ్డా కౌత శ్రీదేవి, ఓఎస్డి కొప్పుల అంజిరెడ్డి, కడారు లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఇడ్లీ బండి అందజేత

**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 7** రెక్కాడితే కాని డొక్కాడని ఆ పేద కుటుంబానికి ఒక సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అండగా నిలిచారు. పేద కుటుంబం లో పుట్టి నకిరేకల్ కు



చెందిన తాటి గీతసైదులు దంపతులు గత కొంత కాలంగా ఇడ్లి బండినీ నడిపిస్తు జీవితాన్ని వెళ్ళదీస్తున్నారు. గీత కు కొన్ని సంవత్స రాల క్రితం తన తండ్రి ఇడ్లీ బండి పెట్టుకోవడానికి బండి కొనిచ్చాడు. అయితే ఆ ఇడ్లీ బండి శిథిలావస్థకు చేరి పనికి రాకుండా పోయింది.కొత్త బండి చేయించుకోవడానికి గీత వద్ద డబ్బులు లేవు. ఈ విషయం నకిరేకల్ లయన్స్ క్లబ్ ఫాస్ట్ జోనల్ ఛైర్మెన్ రావిరాల అశోక్ కు తెలిసింది. వెంటనే అశోక్ గీత వద్ద కు వెళ్లి పరిస్థితి ని తెలుసుకున్నాడు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టుతున్న రైస్ ఎటిఎం దోసపాటి రాము కు గీత పడుతున్న ఇబ్బందులను అశోక్ తెలిపారు. వెంటనే దోసపాటి రాము స్పందించి 15 వేల విలువ గల నూతన ఇడ్లి బండి ని తయారు చేయించి రవిరాల అశోక్ చేత గీత కు అందజేశారు.తన ఇబ్బందులను తెలుసుకొని కొత్త ఇడ్లీ బండిని అందజేసిన దోసపాటి రాముకు,రావిరాల అశోక్ కు గీత సైదులు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

మునుగోడు వార్త

## భిక్షమయ్య కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన

....మున్సిపాలిటీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న



**చండూరు,7నవంబర్,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీ 7వ వార్డుకు చెందిన మున్సిపల్ కార్మికుడు వాటర్‌మెన్ బొమ్మకంటి భిక్షమయ్య ఇటీవల మృతి చెందారు. మున్సిపాలిటీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న తన సొంతంగా లక్ష రూపాయలు ఆర్థిక సహాయంగా భిక్షమయ్య కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు.అదేవిదంగా తమతోటి పని చేసిన అతని కుటంబానికి సహాయం చేయాలనే ఆలోచనతో తోటి కార్మికులు తమవంతు సహాయంగా మున్సిపాలిటీ నీటి సరఫరా కార్మికులు 10వేల రూపాయలు, బిల్ కలెక్టర్‌లు 8వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.పారిశుధ్య కార్మికులు తమవంతు సహాయంగా బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్,నాయకులు బొడ్డు సతీష్‌గౌడ్,సంగేపు సురేష్,మున్సిపాలిటీ కార్మికులు ఏకాలపు రామచంద్రం గండూరి సురేష్, బోడ రాములు, కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఖాళీ ప్లేట్లతో ధర్నా

చండూరు,7నవంబర్,ప్రభాతవార్త:




భారత విద్యార్థి ఫెడరేషన్ చండూరు కమిటీ ఆధ్వర్యంలో చండూరు పాఠశాల ముందు గురువారం ఖాళీ అన్నం ప్లేట్లతో ధర్నా నిర్వ హించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు ఆకారపు నరేష్ ,ఖమ్మంపాటి శంకర్‌లు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలనే దృఢ సంకల్పంతో ఉండగా,చండూరు ప్రధానోపాధ్యాయులు పేద మధ్యతరగతి విద్యార్థుల పొట్టగొట్టి మధ్యాహ్న భోజనం నాణ్యంగా అందించకుండా పిల్లలతో అన్నం వడ్డించడం చేయిస్తున్నారని, అతనిపై తగిన విచారణ చేసి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్పందన, ప్రణవి, నవదీప్, కిరణ్, మున్నా, జోసెఫ్,వంశి, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

చిట్యాల నవంబర్ 7 ప్రభాతవార్త

చిట్యాల పట్టణానికి చెందిన ఇమ్మడి పాండురంగం కుమార్తె వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పొకల దేవదాసు, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగొని ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పుల పరమేష్, పందిరి రమేష్, గంగాపురం గణేష్ తదితరులు ఉన్నారు.

# వీ.టీ కాలనీలో సమస్యలను పరిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్

నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 7

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో 14 వ వార్డు లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ గౌడ్ మరియు వార్డు కౌన్సిలర్ గడ్డం లక్ష్మీ నరసింహ స్వామి కౌన్సిలర్ చౌగోని రాములమ్మ సైదులు తో కలిసి వీధి వీధి తిరుగుతూ అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని తక్షణమే పరిష్కరించి వాటికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందికి, పంప్ ఆపరేటర్, పారిశుద్ధ్య కార్మికులకు, కాంట్రాక్టర్ కొండ శివ కి మున్సిపల్ చైర్మన్ రజితశ్రీనివాస్ తెలపడం జరిగింది. ముఖ్యంగా ఈ వార్డు నందు ఇంతకు ముందు వీటి కాలనీలో స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా బ్యాంకు ఉన్న ప్రాంతంలో సీసీ రోడ్డు అంతా కొట్టుకుపోయి కంకర మాత్రమే ఉండి ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల ఇండ్ల నుంచి వచ్చే మురికి నీరు అంతా వీధులలో ప్రవహిస్తూ రోడ్డు వెంబడి నిలుస్తున్నది కావున దానిని టీయల్ ఎఫ్ నిధుల నుపయోగించి సీసీ రోడ్డు పక్కన మురికి కాలువ కట్టిస్తామని మున్సిపల్ చైర్మన్ రజితశ్రీనివాస్ గారు తెలిపారు. అదేవిధంగా ఈ బ్యాంకు భవనం



ముందు ఉన్న మంచి నీళ్ళ నల్లా చుట్టూ ప్లాట్ ఫాం ఏర్పాటు చేయాలని ఈ నల్లా పక్కన ఉన్న మురికి కాలువను పెట్రోల్ బంక్ వరకు కొత్తగా కట్టించి సీసీ రోడ్డు వేయాలని మరియు ఈ వీధిలో పబ్లిక్ వాటర్ ట్యాంక్ లు దారి మధ్యలో ఉన్నాయి తొలగించాలని సిబ్బందికి, కాంట్రాక్టర్ కొండ శివ గారికి సూచించడం జరిగింది పెట్రోల్ బంక్ కుడి పక్క ఉన్న సందులో ట్రాన్స్ఫార్మర్ దగ్గర లో ఉన్న మురికి కాలువ సిమెంట్ పైప్ ద్వారా నీళ్ళు సరిగ్గా వెళ్ళడం లేదని తెలిసి దానికి మున్సిపల్ న్ల్ముఖ్య రజితశ్రీనివాస్ గదాన్ని తొలగించి దాని స్థానంలో మురికి కాలువ నిర్మించి దాని మీద స్లాబ్ నిర్మించమని చెప్పడం జరిగింది




# నివాళులర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్

నకిరేకల్ ప్రభాత వార్త నవంబర్ 7



ఈరోజు నకిరేకల్ మున్సిపాలిటీలో వెంకటేశ్వర కాలనీకి చెందిన ప్రముఖ వ్యాపారి కోటగిరి మురళీధర్ గారు మరణించడంతో వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు

# భువనగిరి ఎంపీ చామలపై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాము

చిట్యాల నవంబర్ 7 ప్రభాతవార్త

భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ పట్టణ అధ్యక్షుడు చిన్నమల్ల యాదవ్ లు అన్నారు. గురువారం స్థానిక పాల శీతలీకరణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతు పక్షాన అండగా నిలబడిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పై విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. కోమటిరెడ్డి బ్రదర్స్ పుణ్యాన ఎమ్మెల్యేగా గెలిచి గురువును మోసం చేసిన నీవు విమర్శించడం తగదని అన్నారు. చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇకపై కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శిస్తే ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. మూసి ప్రక్షాళన కోసం విదేశాలలో అధ్యయనం చేసి, రైతులకు అండగా



నిలబడిన ఎంపీని విమర్శించడం తగదన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో రైతు రుణమాఫీని చేసి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం లోనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని మద్దతు ధర ప్రస్తుతం చెల్లిస్తున్నట్లు వారు వివరించారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకన్న, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, అద్దెల లింగారెడ్డి, దుబ్బాక అమరేందర్ రెడ్డి , ఎద్దులపురి కృష్ణ, జంపాల వెంకన్న , ఏర్పుల పరమేష్, రేమడాల మధు, బెల్లి సత్తయ్య, చెరుకుపల్లి శ్రీశైలం, మెట్టు మనోహర్ , దేశపాక రాజేష్ , గంగాపురం గణేష్ తదితరులు ఉన్నారు.

# పలువురుని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గాజుల సుకన్య

నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 7



నకిరేకల్ పట్టణంలో నిరుపేద కుటుంబానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు దీకొండ ధనమ్మ తీవ్ర అనారోగ్యం తో బాధపడుతు నార్కట్పల్లి కామినేని హాస్పిటల్ లో చికిత్స చేయించు కుంటున్న వారిని కలిసి పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ మహిళ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బండగొర్ల సుజాత తదితరులు. ఉన్నారు

# బోధనేతర సిబ్బంది పాత్ర కీలకం-విసి

నార్కట్పల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త



విశ్వవిద్యాలయం యాజమాన్యంలో బోధనేతర సిబ్బంది పాత్ర కీలకమని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. గురువారం విశ్వవిద్యాలయం ఐక్యూఏసి ఆధ్వర్యంలో బోధనేతర సిబ్బందికి ఎడ్యుకేషనల్ అడ్మినిస్ట్రేషన్‌పై నిర్వహించిన ఒక్కరోజు శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయి మాట్లాడారు. మారుతున్న సాంకేతికను అందిపుచ్చుకుని ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగు పరుచుకొని విద్యార్థులకు నాన్యమైన సేవలు అందించాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో మౌలానా అజాద్ ఉర్దూ విశ్వవిద్యాలయం హైదరాబాదు ఆచార్యులు సలీం ఫాతిమా, డిప్యూటి రిజిస్ట్రార్ రషీద్ షేక్, మాలవ్య మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్ ఆఫ్ అబ్దుల్ తదితరులు వృత్తిపరమైన మెలకువలను, ఫైల్ నోటింగ్ విధానం, పర్చేజ్ ప్రొసీజర్లపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ఇక్యూఏసి డైరెక్టర్ డా॥మిర్యాల రమేష్, కోర్డినేటర్ డా॥వై.ప్రశాంతి, ప్రిన్సిపల్ కే.అరుణప్రియ, సుధారాణి, ప్రేమ్ సాగర్, మారం వెంకటరమణారెడ్డి, బోధనేతర సిబ్బంది మాధవి, నీలిమ, సునీత, సరిత, సరిత, రేఖ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రకు తరలి రావాలి

చిట్యాల నవంబర్ 7 ప్రభాతవార్త

మూసి ప్రక్షాళన కోసం భువనగిరి నియోజకవర్గంలోని సంగ్యాం గ్రామంలో నుండి మూసి తీర ప్రాంతంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపట్టిన పాదయాత్రకు చిట్యాల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రైతులు ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ , పార్టీ మండల పట్టణ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, జడల చిన్న మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు.

# రమణారెడ్డిని పరామర్శించిన చిరుమర్తి

నార్కట్పల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బత్తుల రమణారెడ్డి కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ ఇంటివద్ద విశ్రాంతి తీసు కుంటున్నారు. నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య గురువారం రమణారెడ్డి నివాసానికి వెళ్ళి ఆయనను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజి సర్పంచ్ కొండూరు శంకర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కత్తుల భిక్షం, దండు శంకర్, మేడి రవి, వడ్డేపల్లి శ్రీను, బత్తుల రాజు, గంగాదేవి నరసింహ, పొడిచేటి భిక్షం, గద్దపాటి వెంకన్న, చిక్కుళ్ళ వంశీ, బోయపల్లి సాయికుమార్, బొడ్డుపల్లి లింగయ్య, మేడి యాదయ్య, పొడిచేటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపనకు హాజరు కానున్న కోమటిరెడ్డి

నార్కట్పల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త



మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించబోవు పరిపాలనా భవనం, అంతర్గత సిసి రోడ్లు మరియు మహిళల వసతి గృహాన్ని రోడ్లు మరియు భవనాలు మరియు సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ నెల 9న భూమి పూజ మరియు శ oకుస్థాపన జరుపనున్నట్లు ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మరియు రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి తెలిపారు. కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

# సాయినాధునికి పంచామృతాభిషేకములు

నార్కట్పల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త



కార్తీక మాసం సందర్భంగా ప్రతినిత్యం స్థానిక బస్టాండ్ వెనుక గల శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రాత: ప్రదోష సమయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, పంచామృతాభి షేకములు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గురువారం ఆలయంలోని సాయినాధుని ఉపాలయంలో తెల్లవారుఝామున పంచామృతాబి .షేకములు , ప్రత్యేక పూజార్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్, అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ, ధర్మకర్తలు వేముల మాధవి, తెల్సూరి సత్తమ్మ, పసునూరి వాసవి, భక్తులు పుల్లెంల మంగమ్మ, వేముల లక్ష్మి, మేడబోయిన మంగ, కర్నాటి రమాదేవి, గంప కవిత, పసునూరి దయాకర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు అవకాశాలు వస్తాయి

### బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ సేవాదళ్ ను పటిష్టం చేయాలి

### తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షుడు ముంఖాల దాసు

**నల్గొండ . ప్రతినిధి ప్రభాతవార్త .న**వంబర్ 7బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ సేవాదళ్ ను పటిష్టం చేయాలని తెలంగాణ ప్రైదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షుడు,ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జ్ ముంఖాల దాసు అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ సర్వసభ్య సమావేశం నల్లగొండలోని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బ్రిటీష్ వలస పాలన నుండి స్వాతంత్రం కోసం భారతదేశం చేసిన పోరాటంలో అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ముఖ్యమైన పాత్ర పోషించిందని అన్నారు. నవంబర్ 20వ తేదీన గాంధీ భవన్లో జరగబోయే అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ శాతబ్ది ఉత్స వాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాడు అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఒక ప్రధాన మలుపుకు నాంది పలికిందన్నారు. నాడు బ్రిటిష్ పాలకుల దుష్ట పాలన విముక్తి కోసం అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఉద్యమం చేస్తే.. నేడు రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన మొదలుపెట్టిన 11 నెలల్లోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేశాడని తెలిపారు.అభివృద్ధి సంక్షేమం చేస్తూనే నిరుద్యోగాలకు



ఉద్యోగ కల్పన, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా అనేక చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం శ్రమిస్తు న్నారని అన్నారు. మూసి ప్రక్షాళన, ఫోర్త్ సిటీ , హైడ్రాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి, స్టేట్ సెక్రటరీ గండూరి నర్సింహా ,సూర్యాపేట జిల్లా సేవాదళ్ మహిళా అధ్యక్షురాలు శకుంతల ,నల్గొండ జిల్లా వైస్ ప్రసిడెంట్ ఇర్ఫాన్, జనరల్ సెక్రటరీ ఆరిఫ్, నల్గొండ సెక్రటరీ అవంచల వెంకటేష్ ,మిర్యాలగూడ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ప్రమీల, మిర్యాలగూడ మండల అధ్యక్షుడు ఆకుల పరమేశ్వరి , మునుగోడు నియోజకవర్గ సేవాదళ్ ప్రసిడెంట్ రాజేంద్ర ప్రసాద్ , కాంగ్రెస్ సేవాదళ్ బ్లాక్ , మండల అధ్యక్షులు పాల్గొన్నారు..

# ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు


### పొంచి ఉన్న ప్రమాదంపట్టించుకోని అధికారులు

### ట్రాన్స్ఫారం చుట్టూ పిచ్చి మొక్కలు వర్షపు నీరు నిలువ

### కంచె లేకపోవడంతో మూగజీవాలు ప్రాణాలను బలికొన్న ట్రాన్స్ఫార్మర్

### విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం





**పెద్ద అడిశర్లపల్లి 07నవంబర్ ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రధాన రహదారి పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా మారింది, గత కొద్ది రోజుల నుంచి వర్షాలు విరివిగా కొరవడంతో ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ పిచ్చి మొక్కలు వేపుగా పెరగడంతో పాటు ట్రాన్స్ఫారానికి తీగలు అల్లుకోవడం జరిగింది. ట్రాన్స్ఫార్మర్ ప్రధాన రహదారి పై ఉండడం వలన నిత్యం మూగజీవాలు ఇదే రోడ్డుపై వెళ్తు ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఉన్న మొక్కలను తినే ప్రయత్నంలో ప్రాణాలను కోల్పోవడం జరిగింది, ఇప్పటికైనా ఉన్నతి అధికారులు గ్రామాల్లో ఉన్న ట్రాన్స్ఫార్వాలో చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని ప్రజలు తమ ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు, విద్యుత్ అధికారులకు బిల్లులు వసూలు చేసే ఉన్న దృష్టి గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆలోచన లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా ఉన్నతాధికారులు గ్రామాలలోని ట్రాన్స్ఫార్వాలను సందర్శించి ప్రమాదానికి పొంచి ఉన్న ట్రాన్స్ఫర్లకు కంచే ఏర్పాటు చేసి మూగజీవాలకు ,ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా చూడాలని ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు,

# పెండ్లిపాకల చెరువులో చేపల పంపాణీ చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు



**కొండమల్లేపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పెండ్లిపాకల చెరువులో మత్స్య కారులతో కలిసి ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై చేపపిల్లలను పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ మత్స్య కారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చేప పిల్లల పెంపకం పై దృష్టి సారించింది అన్నారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు భారీ వర్షాల కారణంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ఆలస్యం అయిన కూడా చేపలు పెరిగి మత్స్యకారులకు ఉపయోగకరంగా ఉందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పెండింగ్ ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి చరితారెడ్డి, ఎఫ్ డి ఓ మారయ్య, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, సొసైటీ సెక్రటరీ భీమ్ సింగ్, మత్స్య సహకార సంఘం చైర్మన్ నేనావత్ సక్రు నాయక్, మాజీ చైర్మన్ నేనావత్ శంకర్ నాయక్, నాయిని మాధవ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీదర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్,నేనావత్ లక్కిదాస్ నాయక్, ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, బొడ్డుపల్లి సైదులు, మాజీ జడ్పీటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజి వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కిన్నెర హరికృష్ణ, మాజీ సర్పంచ్ మధు నాయక్, మాడ్గుల యాదగిరి, సింగిల్ విండో డైరెక్టర్ అమర్ సింగ్, డైరెక్టర్స్ రమేష్, శ్రీను, పిక్ల, బుడ్డా నాయక్, పెద్దిశెట్టి సుధాకర్, గంధం సురేష్, కోట్ల జగదీష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తాం

**పెద్దఅడిశర్లపల్లి(నేరడుగొమ్ము)07నవంబర్ప్రభాతవార్త:** నేరెడు గొమ్ము మండల పరిధిలోని వైజాక్ కాలని వద్ద నాగార్జున సాగర్ బ్యాక్ వాటర్ లో మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా జిల్లా మత్స్యశాఖ అధికారులతో కలిసి చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని,13లక్షల రవ్వ,బొచ్చ, మ్రింగళ చేప పిల్లలను పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆయన అన్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధియే ద్వేయంగా చేప పిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని సూచించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా సీఎం రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ రాజకీయ లబ్ధి కోసం ప్రజలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు.ఈ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య,మాజి జడ్పీటీసీ బాలు నాయక్,మాజి ఎంపీపీ బిక్కు నాయక్, సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, పాప నాయక్, కొండల్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, కోరేట్ల మాజి సర్పంచ్ ధోండేటి మల్లా రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు లక్ష్మి, శ్రీనివాస్, హన్మ నాయక్,జైపాల్ నాయక్, హెమ్ల నాయక్, గారు కేతావత్ రమేష్ నాయక్, వైజాగ్ బంగారి,మండల పార్టీ అధ్యక్షులు బాధ్య నాయక్,కో ఆప్షన్ సభ్యులు సాదిక్,గడ్డం వెంకటయ్య,యువ నాయకులు సుభాష్ నాయక్,జిల్లా అధికారి లీ. చారిత, అభివృద్ధి అధికారి మారయ్య,ది। సురేష్,లీ। సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

**పెద్ద అడిశర్లపల్లి 07నవంబర్ ప్రభాతవార్త:** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం రోజున పిఏ పల్లి మండల కేంద్రంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ అతివృష్టి వచ్చిన అనావృష్టి వచ్చిన నష్టపోయేది రైతన్న అని ఈ కాలంలో కురిసిన వర్షాలకు వేలాది ఎకరాల పంట నష్టపోయిన రైతన్న ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు కల్లాల్లో రైతులు పండించిన పంటను సకాలంలో ప్రభుత్వం కొనుగోలు చేయని కారణంగా, రైతన్న తీవ్రమైన ఇబ్బందుల్ని ఎదుర్కొంటుందని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం మూలంగా మిల్లర్ల దోపిడీ పెరిగిందని ఈ సందర్భంగా తెలిపారు శ్రీశైలం సొరంగ మార్గం పనులు పూర్తి చేయడానికి తగిన నిధులు కేటాయించాలని డిండి ఎత్తిపోతల లిఫ్టు పథకం డి పి ఆర్ ను, ఆమోదించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం నల్గొండ జిల్లా ప్రాజెక్టులకు పూర్తికి అఖిలపక్ష సమా వేశం పిలిచి తగిన నిధులు విడుదల చేయాలని మంత్రులను కోరారు. డిండి ఎత్తిపోతల పథకంలో పెండింగ్లో ఉన్న భూ సేకరణకు నిధులు కేటాయించాలని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపచేయాలని, పూర్తి నిర్వాసితులకు బహిరంగ మార్కెట్ లో ఉన్న ధరను భూమికి ఇవ్వాలని కోరారు. మూసి సుందరీకరణకు నిధులు కేటాయించి మూసి లో ఉన్న సిల్ట్ తోపాటు కుడి ఎడమ కాలువల రిపేర్లు ఛేసి షట్టర్లు బిగించాలన్నారు. శ్రీశైలం సొరంగ మార్గం పనులు సత్వర పూర్తికి సుమారు రూ. 2200 కోట్లు కేటాయించాలి నల్లగొండ జిల్లాలో సుమారు 3.20 వేల ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాలకు సాగునీరు ఇచ్చే శ్రీశైలం సొరంగం పనులు పూర్తిగా నిలిచిపోయినాయి. 19 సం రాల క్రితం 1925 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభమైన పనులు నేటికి 4658 కోట్ల అంచనా వ్యయానికి చేరింది. 9.5 కి.మీ. సొరంగం తవ్వాల్సి ఉన్నది.గత ప్రభుత్వం 10ఎండ్లలో అరకొర నిధులు కేటాయించడం వలన సొరంగం పనుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వల్ల ఎంతమాత్రం ముందుకు సాగ లేదు. దాంతో లిఫ్టు వల్ల మాత్రమే ఇప్పటి వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు, హైద్రాబాద్ త్రాగునీటికి సగం నీరు, సగం నీరు మాత్రమే సేద్యానికి ఉపయోగించడం వలన స్థిరికరించిన ఆయకట్లుకు నీరు అందటం లేదు. సొరంగం పూర్తయితే మాత్రమే సాగు, తాగు నీరు అందుతుంది.సుమారు 2.20 టిఎంసిల నీటి సామార్ధం కలిగిన పెండ్లిపాకల ప్రాజెక్టు పనులు కూడా పూర్తిగా నిలిచిపోయినవి. దానికి కింద 950 ఎకరాలకు నష్టపరిహారం చెల్లించి పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉన్నదని. సొరంగం మరియు పెండ్లిపాకల ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులను, ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన డిరడి ఎత్తిపోతల పథకం యొక్క డిపిఆర్ను ఆమోదించి పనులు చేపట్టాలని కోరారు సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనందు మండల కార్యదర్శి పెరిక విజయ్ కుమార్ నాయకులు కావలి కృష్ణయ్య దేవయ్య సత్యనారాయణ చారి రామకృష్ణ చందు నాయక్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



# ఓడవని కథ .. తీరని వ్యథలు కాసులు లేక కదలని కాల్వలు


### తొలగని సాగునీటి కన్నీళ్ళు

### నిధుల లేమితో అర్ధాంతరంగా ఆగిన వైటీడీఏ పనులు

### అధికారుల గుప్పిట్లోనే యాదాద్రి పాలన

### నేతలు మారుతున్నా .. మారని ప్రజల తలరాతలు







*భువనగిరి,ప్రభాతవార్త :*

మూడు మునుగులు మునిగితే సర్వ రోగ నివారణ జరిగే మహిమగళ్ళ పుష్కరిని ఉన్న యాదాద్రి దేవస్థానం... విశ్వవైద్యుడై సాక్షాత్తు నరసింహస్వామియై భక్తుల శారీరక, మానసిక బాధలు తొలగించే మహిళ గల పుణ్యభూమిగా ప్రాచుర్యం గల జిల్లా ఇది... కానీ నాణెనికి ఒకవైపే అన్నట్టుగా ఉంది యాదాద్రి భువనగిరి జిల్లా దుస్థితి. మా జిల్లా వాసుల ఒడవని కథ ... తీరని వ్యథలు ఇవి ... నిత్యం రసాయన వ్యర్థాలను తన గర్భంలో దిగమింగుకుంటున్న మూసీ నది గంగతోనే దాహం తీర్చుకుంటున్న దుస్థితి. తలాపునే గోదావరి జలాలు పారుతున్నా బీడు భూములకు చేరని దౌర్భగ్యం పుష్కలంగా పంటలు పండించిన నోటిలో రుచించని ముద్ద తీరు ధాన్యం... ఇంతటి సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్లాడుతున్నా .. కర్షకుల కన్నీళ్ళు తూడ్చే నాధుడే కరువయ్యారు. ఎంతోమంది సీఎంలు గెలిచిన తరువాత ఈ గడ్డపై కాలు మోపారు. అయినా సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మిగిలిపోయాయి. జిల్లాలో ఎటువంటి సాగునీటి వనరులు లేక అన్నమో రామచంద్రా అంటున్న అన్నదాతల సాగునీటి కడగండ్లు తీర్చేందుకు గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు కింద కొన్ని రిజర్వాయర్‌ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. లక్ష్యం మంచిదైనప్పటికి నిధుల లేమీతో అర్ధాంతరంగా కాలువలు ఆగిపోయినందున నీరు ప్రవహించక బొందలుగా మారుతున్న సంఘటనలు యాదాద్రిభువనగిరి జిల్లాలో అనేకం ఉన్నాయి. 2018 నవంబర్ నెలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరికి వచ్చిన అప్పటి సీఎం కేసిఆర్ మూసీ నదిని గోదావరి నీటితో నింపి మరో సమర్మతిగా మారుస్తామన్న హామీ నేటికి కార్యరూపం దాల్చలేదు. భూధాన్‌పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి, బీ.బీ మండలం మత్త అనంతరం నుంచి ఆత్మకూరు(ఎం) మండలం దుప్పల్లి చెరువులోకి ఈ నీటి కాలువ ప్రవహిస్తుంది. ఇందులో 45 రకాల హానీ కరమైన రసాయన వ్యర్థపదార్థాలు కలిసి కలుషితం అవుతున్నాయి. ఫలితంగా పంటలు సైతం ఆశించిన స్థాయిలో దిగుబడి రావడం లేదు. జిల్లాలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టు కాలువలకు నీటి సీఎం రేవంత్‌రెడ్డి నీటి పర్యటనతో అయినా మోక్షం లభిస్తుందని గంపెడు ఆశలతో ఎదురుచూస్తున్నారు. బస్వాపూర్, గంధమల్ల, బునాదిగాని, దేవధుల కాలువ పనులు నిధుల లేమీతో ముందుకు సాగడం లేదు. భూసేకరణ సమస్యలతో కాళేశ్వరం ప్రాజెక్టు 15, 16 ప్యాకేజీల పనులు సైతం అసంపూర్తిగానే ఆగిపోయాయి. ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగానికి సాగునీటి వనరులను కల్పించే ధర్మారెడ్డి కాలువ 51.51 కిలోమీటర్లు పొడవు కాగా, సుమారుగా 33 కిలోమీటర్ల వరకు పనులు చేపట్టగా మరో 19 కిలోమీటర్లు కాలువలు తవ్వాల్సి ఉంది. బునాదిగాని కాలువ పనులకు అప్పటి దివంగత డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రారంభిస్తే కిరణ్‌కుమార్‌రెడ్డి సారధ్యంలో నిధుల వర్షం కొంత కురిపించినా కేసీఆర్ మరింత తోడు అందించినా నేటికి పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు. ఈ కాలువ సైతం 98.68 కిలోమీటర్ల పొడువు తవ్వాల్సి ఉండగా .. ప్రస్తుతం 54 కిలోమీటర్ల వరకే పనులను పూర్తి చేశారు. మరో 106.11 ఎకరాల భూమి రైతుల నుంచి భూ సేకరణ చేయాల్సి ఉంది. జిల్లాకే మారుమూల ప్రాంతం అయిన గుండాల మండల వ్యవసాయ రైతాంగానికి సాగునీటి వనరుల కల్పన నిమిత్తం 2007లో ప్రారంభం అయిన నవాబుపేట రిజర్వాయర్ కాలువ పనులు 18 యేండ్లు గడిచిపోతున్నా నేటికి అనేక గ్రామాలలో కాలువలు తవ్వాల్సి ఉంది. దీంతో ఇక్కడి అన్నదాతలకు సాగునీటి వనరులు లభించక కా నీ న్ని ళ్ళే మిగిలిపోయాయి. భువనగిరి నియోజకవర్గ ప్రజలకు సాగునీటి వనరుల కల్పనకు పెద్ద దిక్కు అయిన బస్వాపురం ప్రాజెక్టులో భూముల ు కోల్పోయే బీ.ఎన ్.తిమ్మా పురం రైతులకు నష్టపరి హారం చెల్లించకపోవడంతో అక్కడి స్థానిక రైతులు నిరసనలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద నిధులు విడుదల చేయాల్సి ఉన్నా తీవ్ర జాప్యం నెలకొన్నది.

### -ధర్మకర్తల మండలికి నోచుకోని యాదాద్రి దేవస్థానం

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి దశాబ్ధకాలం గడిచిపోతున్నా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి ధర్మకర్తల మండలి నియామకానికి నోచుకోకుండా పోయింది. నోటిఫికేషన్‌లు వాయిదా పడుతూ వస్తుండడంతో గత 15 సంవత్సరాలుగా యాదాద్రి దేవస్థాన పాలన అధికారుల గుప్పిట్లోనే కొనసాగుతుంది. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యాదాద్రి పునఃనిర్మాణం అభివృద్ధి కోసం వైటీడీఏ (యాదాద్రి టెంపుల్ డెవెలప్‌మెంట్ అథారిటీ)ని అప్పటి సీఎం కేసిఆర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఇందుకు గాను సుమారుగా రూ.1200ల కోట్ల నిధులను కేటాయించింది. 2009 నుంచి ధర్మకర్తల నియామక మండలి లేకపోవడంతో అధికారుల పాలనతోనే అభివృద్ధి పనులు చేపడుతుండడంతో భక్తుల లక్ష్యాలకు అనుగుణంగా ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదన్న విమర్శలు లేకపోలేదు. ఇదిలా ఉండగా ... అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను, పాలకమండలిని రద్దు చేసింది. యాదాద్రి ధర్మకర్తల మండలి సంఖ్యను 9 నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం 14కు పెంచింది. ఈసంఖ్య వంశపారపర్య ధర్మకర్తతో పాటు కలిపి నింపాల్సి ఉంది. ఈ కమిటీపై ఉమ్మడి జిల్లాతో పాటు ఇతర జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు పోటీ పడుతున్నట్లు సమాచారం. నేటి పర్యటనతో అయినా ధర్మకర్తల మండలి నియామకానికి ఆశవాహులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

### -గతుకుల రోడ్లకు మోక్షం లభించేనా ?

జిల్లాలోని ఆత్మకూరు,గుండాల, మోత్కూరు, అడ్డగూడూరు, రామన్నపేట తదితర మండలాలలో అధ్వానంగా మారిన బీటీ రోడ్లపై ప్రజలు అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీయాల్సిన దుస్థితి నెలకొంది. నేటి సీఎం పర్యటనతో అయినా గ్రామీణ రహదారులు రూపురేఖలు మార్చేందుకు నిధుల వర్షం కురిపించేలా స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### -ఆగిన పనులకు గ్రీన్‌సిగ్నల్ లభించేనా ..?

నిధుల లేమితో అర్ధాంతరంగా ఆగిపోయిన అభివృద్ధి పనులకు నేడు యాదాద్రి జిల్లాలో పర్యటించి జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష జరిపే సమావేశాలలో నిధుల విడదలకు హామీ లభిస్తుందని ఈ జిల్లా ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఆలేరు మండల కేంద్రంలో ఆర్ధాంతరంగా ఆగిపోయిన అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు ఇంటిగ్రేడెట్ మార్కెట్‌యార్డ్, తుర్కపల్లి మండలంలో 50 పడకల ఆసుపత్రి, గుండాల మండలం తుర్కలాషాపురం గ్రామంలో నిర్మించతలపెట్టిన రూ.3.5కోట్లతో చేపట్టాల్సిన బ్రిడ్జి నిర్మాణానికి తుర్కపల్లి నుంచి యాదగిరిగుట్ట వరకు, కీసర నుంచి తుర్కపల్లి వరకు చేపట్టాల్సిన నాలుగు లైన్‌ల బీటీ రోడ్ల పనులకు యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో కేబుల్‌బ్రిడ్జి, టెంపుల్‌సిటీలో కాటేజీల నిర్మాణం, భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన భవనం, శాపింగ్ కాంప్లెక్స్, బాలాలయంలో స్వామి వారి కళ్యాణ మండపం, గండి చెరువులో బోటింగ్ సౌకర్యం కల్పించడంతో పాటు వైటీడీఏ రోడ్డు నిర్మాణంలో షాపులను కోల్పోయిన లబ్ధిదారులందరికి ఇండ్ల స్థలాలను కేటాయించి పొజిషన్ కల్పించేలా సీఎం నుంచి సానుకూలత లభిస్తుందని గంపెడాశలతో ఎదురుచూస్తున్నారు. దీనికి తోడు రూ.183 కోట్లతో యాదగిరిగుట్టలో నిర్మించతలపెట్టిన మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులకు వేగం పెంచేలా సీఎం ఏ మేరకు ప్రణాళికలు రూపొందించి హామీల వర్షం గుప్పిస్తారోనని ఇక్కడి స్థానిక ప్రజానీకం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### -ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేరేనా ?




ఎన్నికలకు ముందు నేతలు ఇచ్చిన హామీలకు నేటి ముఖ్యమంత్రి పర్యటనతో అయినా కార్యరూపం దాల్చుతుందని జిల్లా ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రధానంగా జిల్లాకే మారుమూల ప్రాంతం అయిన మోత్కూరు మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల, బస్సు డిపో, మోత్కూరు బిక్కేరువాగుపై వెడల్పుతో కూడిన బ్రిడ్జి నిర్మాణం, సివిల్ ఆసుపత్రి, పోలీసు సర్కిల్ కార్యాలయంతో పాటు కోర్టు, ఆర్డీవో కేంద్రంగా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలకు కార్యరూపం దాల్చుతారా అని మండల ప్రజలు భావిస్తున్నారు. అదే భువనగిరి నియోజకవర్గంలో మహిళా డిగ్రీ కళాశాలతో పాటు త్రిబుల్‌ఆర్ ప్రాజెక్టు పట్టణ కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరం నుంచి మల్లిస్తామని ఇచ్చిన హామీ నేటి సీఎం పర్యటనతో అయినా మోక్షం లభించనుందా అని ఇక్కడి స్థానిక ప్రజలు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. దశాబ్ధాల తరబడి నుంచి జిల్లా ప్రజలను వేటాడుతున్న సాగునీటి కడగండ్లను తూడ్చేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు 15,16 ప్యాకేజీలకు ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బునాదిగాని, దేవుదల ప్రాజెక్టు కాలువలను పూర్తి స్థాయిలో పనులను పూర్తి చేసేందుకు నిధుల మంజూరుతో పాటు జిల్లాలో నిధులు లేమీతో అర్ధంతరంగా ఆగిపోయిన అసంపూర్తి పనులకు అధ్వానంగా మారిన రోడ్ల రూపురేఖలను మార్చేందుకు నిధుల వర్షం సీఎం రేవంత్‌రెడ్డి శ్రీయాదగిరిలక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో కురిపిస్తారని జిల్లా వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదు

### -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు

మిర్యాలగూడ, నవంబర్ 7 ప్రభాతవార్త

బిసి గర్జన సభలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్యమంత్రి, మంత్రులు, పార్టీ నాయకు, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)పై చేసిన అనుచితవ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు తెలిపారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంరాజీవ్‌భవన్‌లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బి-ఫామ్ ఇచ్చి మంత్రులు ఎమ్మెల్యేలు మల్లన్న గెలుపు కోసం తీవ్రంగా కష్టపడి గెలిపిస్తేఅటువంటి పార్టీ అరోపణలు చేయడం సరైంది కాదన్నారు. కుల మతాల మధ్య రచ్చగొట్టే విధంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి పట్టణ అధ్యక్షులు చాంద్‌పాషా, మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్యయాదవ్,మండల



కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగరాల కిరణ్, పానుగోతు మల్సూర్, ఇస్లావత్ కృష్ణ, కుక్కల సురేష్, ధీరావత్ లింగానాయక్, ద్వైద సురేష్‌తదితరులు పాల్గొన్నారు.

# సర్వేకు ప్రజలు సహకరించాలి కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిర్యాలగూడ, నవంబర్ 7 ప్రభాతవార్త

### సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా

త్రిపాఠి కోరారు. గురువారం



మిర్యాలగూడ పట్టణంలోని 5వ వార్డు, మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో జరుగుతున్న కుటుంబ సర్వేను సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్‌తో కలిసి పరిశీలించారు, అనంతరం అమె విలేకర్లతో మాట్లాడుతూ సర్వేలో భాగంగా ఎన్యూమరేటర్లు ఇంటింటికి తిరిగి స్టికర్లు వేస్తునానరని, స్టికరింగ్ అయ్యాక ప్రశ్నవలితో సర్వే అధికారులు వచ్చి కుటుంబ సభ్యుల వివరాలు సేకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు సర్వే అధికారులకు సహరించి తమ కుటుంబం వివరాలునమోదు చేసుకోవాలని కోరారు. అందుకు సంబంధించిన ప్రూఫ్‌లను దగ్గర ఉంచి సమగ్ర వివరాలు తెలుపాలన్నారు. ప్రజల సమాచారం గోప్యతరాష్ట్ర ప్రభుత్వంతో పాటు జిల్లా పాలనా యంత్రాంగం తీసుకుంటుందన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి,రాజకీయ, కుల తదితర వివరాలను సమగ్ర కుటుంబ సర్వేలో సేకరించినున్నట్లు తెలిపారు. ఈనెల 6 నుండి 8 వరకు ప్రతి ఇంటికి వెళ్లి ఇంటిలో కుటుంబ యాజమాని పేరుతో జాబితాలను తయారు చేసి అ ఇంటికి స్టిక్కర్‌ను అతికిస్తారని, ఈనెల 6న జిల్లా వ్యాప్తంగా 27 శాతం ఇంటింటికి సర్వే పూర్తయిందని, ఈనెల 8ననల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న 9లక్షల 2వేల గృహాల సర్వే వందశాతం పూర్తవుతుందన్నారు. ఈనెల 9 నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేనుచేపట్టనున్నట్లు తెలిపారు. సర్వే వివరాలను తెలిపేందుకు కుటుంబ సభ్యులందరూ ఆధార్‌కార్డులు, భూమి పాస్‌పుస్తకాలు, రేషన్‌కార్డులనుప్రజలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్, తహశీల్దార్ హరిబాబు, అర్ఐలు సత్యనారాయణ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు ఆలకించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిర్యాలగూడ, నవంబర్ 7 ప్రభాతవార్త



దామరచర్ల మండలం వాడపల్లి సంగమ క్షేత్రంలో గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ మొట్టమొదటిసారి మిర్యాలగూడ నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ కలెక్టర్ ను లాంఛనంగా ఆహ్వానించారు. అనంతరం శ్రీ మీనాక్షి అగస్త్యేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం దేవాలయం వద్ద నెలకొన్న సమస్యలను శివాలయం, లక్ష్మీ నరసింహా స్వామి ఆలయాల చైర్మన్ లు కొందూటి సిద్దయ్య, పొదిలి శ్రీనివాస్ కలెక్టర్ కు విన్నవించారు. పులిచింతల రిజర్వాయర్ బ్యాక్ వాటర్ వలన గతంలో నిర్మించిన పుష్కర ఘాట్లు అన్నీ మునిగిపోయాయని తెలపడం తో కలెక్టర్ పరిశీలించారు.భక్తుల సౌకర్యం కోసం తిరిగి నూతన నిర్మాణాలు చేపట్టాలని కోరారు. లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద సీసీ ఏర్పాటు చేయాలని, నార్కట్పల్లి అద్దంకి హైవే నుండి నరసింహా స్వామి టెంపుల్ వరకు మట్టి రోడ్డుపై సీసీ నిర్మాణం ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఘాట్ల నిర్మాణానికి వెంటనే పనులు ప్రారంభిస్తామని, మిగిలిన పనులకు అధికారులతో చర్చించిన మీదట నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, దామరచర్ల తహసీల్దార్ జవహర్లాల్, ఎంపీడీవో మూర్తి, ఆలయ ఈవో లక్ష్మి, ఆర్ ఐ సురేందర్ సింగ్, గ్రామ కార్యదర్శి వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శెట్టిపాలెం అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు కుళ్ళిపోయిన గుడ్లు పంపిణీ

### పట్టించుకోని అధికారులు పర్యవేక్షణ చేయని అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ఘట నవాపోతున్న బాధితులు

నవంబర్ 07 ప్రభాతవార్త

వేములపల్లి:గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు, బాలింతలకు పౌష్టికాహారం కోసం బాలామృతం పథకం ద్వారా ప్రభుత్వం కోడిగుడ్లను పంపిణీ చేస్తుంది. కొన్ని ఏజెన్సీల ద్వారా అంగన్వాడి కేంద్రాలకు కోడిగుడ్లు ప్రభుత్వం సరఫరా చేస్తుంది. గురువారం వేములపల్లి మండల పరిధిలోని శెట్టిపాలెం గ్రామంలో నీ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు గుడ్లను పంపిణీ చేశారు. వాటిని ఇంటికి తీసుకొని వెళ్ళిన లబ్ధిదారులు వాటర్ లో గుడ్లను వేసి చూడగా అవి పైకి తేలడం గమనించిన లబ్ధిదారులు వాటిని పగలగొట్టి చూడగా వాటి నుండి భరించలేని దుర్వాసన అది కుళ్ళిపోయి ఉండడం గమనించిన లబ్ధిదారులు భయాందోళనకు గురయ్యారు. ఒకవేళ ఇవి మేము గమనించకుండా ఉంటే వీటిని గర్భిణీ స్త్రీలు పిల్లలు తింటే వాళ్లకు జరగరా నిది ఏదైనా జరిగితే మా పిల్లలకు ఎవరు బాధ్యులు అని ప్రశ్నిస్తూ వాపోయారు. దీనిపైన సంబంధిత అధికారులు చొరవ తీసుకొని అంగన్వాడి కేంద్రాలకు గుడ్లు సరఫరా చేసే ఏజెన్సీలు నాణ్యమైన గుడ్లు సరఫరా చేయకపోవడం వలన లేక అంగన్వాడీ కేంద్రాల్లో నిల్వ ఉంచడం వలన అనేదాని పైన అధికారులు సందర్శించి చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఇప్పటికైనా నాణ్యమైన గుడ్లను పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.




# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం.

హుజూర్‌నగర్ రూరల్, నవంబర్7, ప్రభాతవార్త:

మండలంలోని బూరుగడ్డ సబ్ స్టేషన్ లో ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాం ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బూరుగడ్డ ,కరక్కాయల గూడెం, గోపాలపురం ,మగ్రిగూడ గ్రామాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాన్నం మూడు గంటల వరకు గృహ, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు సరఫరా నిలివేస్తున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు

# లారీ యజమానుల సమస్యలు తీర్చాలి


హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 7 ప్రభాతవార్త



లారీ యజమానుల సమస యలు పరిష్కరించాలని రాష్ట్ర లారీ యజమానుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మంచిరెడ్డి రాజేందర్‌రెడ్డి, చాంద్‌లు అన్నారు. గురువారం లారీ యజమానుల సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహాగౌడ్‌తో వారు కలిసి వెళ్లి రవాణా అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఐకెపి, కాటన్ లోడ్‌లకు సంబంధించి వస్తున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో లారీ యజమానుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, జాయింట్ సె క్రటరీ కోతి సంపత్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అండర్ 19 ఖో ఖో పోటీలకు సింగం నందిని ఎంపిక

:మాడుగులపల్లి నవంబర్ 07 ప్రభాత వార్త :



68వ, రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్ ) అండర్ 19 పోటీలకు జరిగిన సెలక్షన్స్ లో, కన్నెకల్ జిల్లా పరిషత్ పాఠశాల లో చదువుతున్న, కన్నెకల్ గ్రామానికి చెందిన సింగం నందిని. ఎంపికైనట్లు నవంబర్ 8నుంచి 10 తారీకులలో సికింద్రాబాద్ లోని వెస్లీ జూనియర్ కళాశాల జరిగే రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనందున, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నన్నూరు నాగిరెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయుడు యుగంధర్ రెడ్డి, ఉపాధ్యాయులు కార్లో,వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమేష్, శ్యాం సుందర్, మల్లయ్య, సరస్వతి, లు అభినందించారు

# రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

*తుంగతుర్తి.నవంబర్ 6. ప్రభాతవార్త*

రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్ రావు అన్నారు గురువారం మండల కేంద్రంలోని ఎఫ్ పిసి సన్న రకం దాన్యం కొనుగోలు సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఐకెపి నిర్వాహకుల దేనని అన్నారు రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరను పొందాలని అన్నారు ప్రభుత్వము సన్నధాన్యానికి 500 రూపాయలు బోనస్ ప్రకటించిందని సన్నధాన్యాన్ని ప్రభుత్వం కేటాయించిన ఐకెపి కేంద్రాలలోనే పోయాలని ఆయన అన్నారు. ఏ ఈ ఓ తో సన్న రకం ధాన్యాన్ని సర్టిఫైడ్ చేసి త్వరగా కాంటాలు స్టార్ట్ చేయాలని అధికారులను



ఆదేశించారు సన్న రకం ధాన్యానికి ఎర్ర సుతిన్ వైరు ను మాత్రమే వాడాలని తెలిపారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయానంద్ ఆర్ఐలు రవీందర్ రెడ్డి. ఏపీఎం రాంబాబు సీసీ గడ్డం గిరి. ఐకెపి నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట వార్త

## చెవిటి వెంకన్న యాదవ్ ను సన్మానించిన ఎర్రపహాడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు

*నూతనకల్.. నవంబర్ 0 7 ప్రభాతవార్త.*



.తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా నియమితులైన డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్‌నుఎర్రపహాడ్ యూత్ కాంగ్రెస్ నాయకులువారి స్వగ్రామం గుమ్మడవెల్లి లోనివారినివాసంలోగురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు జలగం గౌతమ్ గౌడ్,కొంగల నరేష్ యాదవ్, సూరా రపు మహేష్, చలిగంటి రామకృష్ణ,దేవరకొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇల్లు కాలిపోయిన కుటుంబాలకు తక్షణమే ఆర్థిక సాయం చేసిన. కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

*సూర్యాపేట నవంబర్ 07 ప్రభాతవార్త:*

సూర్యాపేట మండల పరిధిలోని. టేకుమట్ల గ్రామంలో గురువారం మధ్యాహ్నం 12 గంటలకు జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల రెండు ఇల్లు పూర్తిగా కాలిపోయాయి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ వెంటనే రెండు కుటుంబాలను పిలిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వం తరుపున సహాయం అందిస్తామని తేలిపారు.ఉర్సు బాలరాజు, మహేశ్వరీల కుటుంబాలకు కలెక్టర్ తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు అలాగే ఇంటికి కావలసిన దుప్పట్లు, బట్టలు, నిత్యవసర సరుకులు వంట సామాన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు,జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇరిగి కోటేశ్వరి,



సభ్యులు ఈశ్వర్ చంద్ర ఆర్ ఐ గోపి, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## అంగన్వాడీలో సామూహిక అక్షరాభ్యాసం

*నూతనకల్.. నవంబర్0 7 ప్రభాత వార్త.*



.మండల పరిధిలోని రేగడి తండా అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులకు విద్యను నేర్పించడంతోపాటు పోషకాహారాన్ని అందించడం జరుగుతుందని కావున 2.5 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల వయసు గల పిల్లలను అంగనివాడిలో చేర్పించి విద్యతోపాటు పోషకాహారాన్ని అందించాలని తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్లు కమల, భారతి,విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్వాడి ఆయాలు తదితరులు పాల్గొన్నారు

## టూరిజం మార్కెట్ రెండవ రోజు ఈ వెంట్స్ లో పాల్గొన తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి

*.సూర్యాపేట నవంబర్ 06 ప్రభాతవార్త:*

తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి తెలంగాణ పర్యాటక శాఖ బృందం తోపాటు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కలిసి తెలంగాణ పర్యాటక స్టాల్లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్శించేలా తెలంగాణ పర్యాటక అందాలు, చారిత్రక ప్రదేశాల ఛాయాచిత్రాలను.. డిజిటల్ స్క్రీన్‌లో ప్రదర్శించి తిలకించడం జరిగింది.అనంతరం తెలంగాణ పర్యాటక శాఖ బృందం ప్రత్యేకంగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ గారితో భేటీ కావడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ గారు మాట్లాడుతూ కేంద్రం నుంచి తగినంత సాకారంతోపాటు తెలంగాణ పర్యాటక శాఖకు త్వరలో నిధులు కూడా కేటాయిస్తామన్నారు. ఈ సందర్భంగా శ్రీ పటేల్ రమేష్ రెడ్డి గారు మాట్లాడుతూ. ఆవిర్భవిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం పర్యాటక రంగానికి మేలు చేసే అవకాశాలు అనే థీమ్‌తో లండన్‌లోని ఎక్సెల్ హాల్స్‌లో జరుగుతున్న 44వ వరల్డ్ టూరిజం ట్రావెల్ మార్కెట్ ప్రదర్శనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున నాతో పాటు ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు తెలంగాణ పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి నడిమట్ల శ్రీధర్ , అధికారుల తో కలిసి పాల్గొనడం జరిగింది అన్నారు. ఈ ప్రదర్శనలో ప్రపంచవ్యాప్తంగా 125 దేశాలు, భారత్ నుంచి



10కి పైగా రాష్ట్రాలు పాల్గొంటున్నాయి అన్నారు. తెలంగాణ టూరిజం ప్రమోషన్‌లో భాగంగా వివిధ దేశాల ప్రతినిధులతో మా బృందం కలిసి సమావేశం అయ్యామన్నారు. పర్యాటక శాఖ అభివృద్ధిలో భాగంగా విదేశీ పెట్టుబడులు, హైదరాబాద్‌లో టీ ఎక్స్చేంజ్ ఔట్లెట్ ఏర్పాటు, లండన్ ఐ తరహాలో హైదరాబాద్‌లో జాయింట్ వీల్ ఏర్పాటు చేయడం, తదితర అంశాల పై చర్చించామన్నారు. పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లుతున్నట్లు తెలిపారు. తెలంగాణ పర్యాటకాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకే వరల్డ్ ట్రావెల్ మార్కెట్లో పాల్గొన్నట్లు తెలిపారు. విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు దేశంలో వివిధ రాష్ట్రాల మధ్య సమన్వయం ఎంతో అవసరమని అన్నారు

## ఆసరా పింఛన్ దారుల పింఛన్ పెంపు కోసం చలోహైదరాబాద్.

*. అందే రాంబాబు సూర్యాపేట నవంబర్ 07 ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని ఏర్పాటుచేసిన వికలాంగుల హక్కుల పోరాట సమితి జమ్మిగడ్డ బాబు జగ్జీవన్ భవన్ లో ఆ సంఘంజిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు చింత సతీష్‌అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ కో కన్వీనర్ అందే రాంబాబు. విచ్చేసిమాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వికలాంగులకు 6000 వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు చేనేత గీత కార్మికులకు బీడీ కార్మికులకు 4000 రూపాయలు పెన్షన్ పింఛన్ పెంచుతామని చెప్పి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆసరా పింఛన్దారులను మర్చిపోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవాచేశారు. పక్క రాష్ట్రంలో వికలాంగుల పెన్షన్ వృద్ధుల వితంతుల పెన్షన్ పెంచితే బంగారు తెలంగాణలో మాత్రం పింఛన్ పెంచకపోవడం పింఛన్ పెంచకపోవడం ఏమిటని ప్రశ్నించారు ఆంధ్రప్రదేశ్ లో ఆసరా పింఛన్ పెంచి ప్రతినెల 1వ తారీఖునే ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తుంటేతెలంగాణలో మాత్రం 30వ తేదీ జరిగిన పెన్షన్స్ అందజేస్తే లేరంటే ఆసరా పింఛన్దారుల మీద ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుంది. కనుక పింఛన్లు పెంచమని కనీసం ప్రతిపక్షాలైన ఆసరా పింఛన్దారుల పక్షాన పోరాటం చేస్తారని అనుకుంటే వారు కూడా పించన్ దార్ల పక్షాన నిలబడక పోవడం విడ్డూరంగా ఉందని తెలిపారు ఆసరా పింఛన్దారులకు అండగా ఉండి పోరాటాన్ని ముందుకు తీసుకెళుతున్న ఏకైక వ్యక్తి ఉద్యమాల పితామహుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ మొన్నటికి మొన్న హైదరాబాదులో ప్రెస్ మీట్ పెట్టి పింఛన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వంపై తాడోపేడో తెలుసుకోవడం కోసం ఉద్యమ కార్యచరణ ప్రకటించారు నవంబర్ 1నుండి 16 వరకు అన్ని జిల్లాల సదస్సులు నిర్వహించి నవంబర్ 17 నుండి 23 వరకుఅన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే లక్షలాది మందితో నవంబర్ 26న చలో హైదరాబాద్ చేపట్టి తీరుతామని హెచ్చరించారు కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి జహీర్ బాబా, అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, జిల్లా ఉపాధ్యక్షులు చింత సాంబయ్య, జిల్లా కార్యదర్శి మిద్దె సైదులు, నాయకులు. బుల్లి కొండ వెంకన్న, నూకపంగు గురవయ్య,బండి మల్లయ్య, కృష్ణమూర్తి, కాలం శ్రీనివాసరావు, మన్యం వీరాంజనేయులు, ఇంద్రాల పిచ్చయ్య,పుల్లారావు, శ్రీను,చింత జానయ్య, కవిత ,మాధవి, వర్ష, రమణ, రాములమ్మ, పంతం నాగయ్య కార్తీక్, రామచంద్రు ,జంపయ్య సైదులు తదితరులు పాల్గొన్నారు

## వానాకాలం వరి ధాన్యం కొనుగోల కేంద్రాల పని చేస్తున్న తీరు పై సమావేశం

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

*..సూర్యాపేట నవంబర్ 07 ప్రభాతవార్త:కలెక్టర్*

కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రాల నిర్వహణ పైన, కేంద్రం లో వున్నటువంటి మౌలిక వసతులు, మరియు కమిటీ వారు నిర్వహించే విధానం జిల్లా నుండి పర్యవేక్షణ చేస్తున్న తీరు పైన మండలాలు, సెంటర్ వారీగా రివ్యూ చేసి, సిబ్బంది అందరికీ తగు ఆదేశాలు జారీ చేసారు. అన్నీ కొనుగోలు కేంద్రాలలో పూర్తి స్థాయి లో కొనుగోలు ప్రారంభించాలని, కేంద్రానికి కేటాయించినవి మాత్రమే మిల్లులకు, సంబంధిత పత్రాల తో ట్రాన్స్పోర్ట్ చేయాలని కలెక్టర్ తేలిపారు. ట్రక్ షీట్ లు రవాణా అయిన వెంటనే 24 గంటల లోపు ట్యాబ్ ఎంట్రీ నమోదు చేయాలని తెలిపినారు. ప్రతీ మిల్లు దగ్గర ట్రక్ షీట్ లు వెంట వెంటనే కొనుగోలు కేంద్రానికి తెచ్చు కోవటానికి లేదా వాట్స్ అప్ ద్వారా కన్ఫర్మేషన్ చేసుకొని ట్యాబ్ ఎంట్రీ కంప్లీట్ చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సదుపాయం కొరకు ప్రతీ మిల్లులో ఒక ప్రత్యేక అధికారిని కేటాయించినట్లు తెలిపినారు. ట్యాబ్ ఎంట్రీ పూర్తీ ఆయన వెంటనే 24 గంటల లో రైతుల బ్యాంక్ ఖాతాలో నగదు జమ చేసే లా సిబ్బంది అందరు పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ, ఎ పిడి రామ్ సురేష్ ,ఎ పియంలు పాల్గొన్నారు

# మత్తు పానీయాలకు, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు బానిసలు కావొద్దు

ఆలేరు నవంబర్ 7 ప్రభాతవార్త

ఇటీవల కాలంలో మత్తు పానీయాలకు, మాదక ద్రవ్యాలకు కొందరు విద్యార్థులు బానిసలుగా మారి తమ ఉజ్వల భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకుంటున్నారని ఆలేరు ఎస్ ఐ రజినీకర్ అన్నారు.. గురువారం పట్టణ కేంద్రం లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు ప్రధాన ఉపాధ్యాయురాలు దాసరి మంజుల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం కు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ. . బాల్య దశలో మంచి అ లవాట్లతో, ఉత్తమ విద్యలో రాణించి సమాజానికి, తమ కుటుంబానికి మంచి పేరును తీసుకు రావాలన్నారు.. అసాంఘిక వ్యక్తులు కొందరు చాక్లెట్ , సిగరేట్లలో మత్తు మందును కలిపి యువత జీవితాలలో చెలగాటమాడుతున్నారన్నారు. అలాంటివారి పట్ల చట్టం తీవ్రంగా శిక్షిస్తున్నారు. మేజర్ కాని విద్యార్థులు రోడ్లపై వాహనాలు నడిపి శిక్షలు గు రికావద్దన్నారు. వేషధారణ విషయంలో



కూడా మంచి క్ర మశిక్షణ పాటించాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావుల సత్యనారాయణరెడ్డి, హేమంత, డా పోరెడ్డి రంజయ, ఎన్ సి సి అధికారి దూడల వెంకటేశ్, సైదులు, పరమేశ్వరరావు, సైదులు, నరేంవు స్వామి, జ్ఞాన ప్రసహన, రాధిక, రోహికి, రాధిక, స్వర్గలలో, శ్రీధర, మన్దేశం, శంకరయ్య మేఘరాజు సత్యనారాయూ ఆదిరాయ్య, కశిత తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలి

ఆలేరు నవంబర్ 7 ప్రభాతవార్త

ఆలేరును రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం అన్నారు గురువారం ఆయన ఆలేరు పట్టణ కేంద్రంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవంబర్ 8న యాదగిరిగుట్ట పర్యటన సందర్భంగా నైనా గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు హామీని నిలబెట్టుకోవాలని వెంటనే ఆలేరు రెవెన్యూ డివిజన్ ను అధికారికంగా ప్రకటించాలని అన్నారు ఆలేరును రెవిన్యూ డివిజన్ గా ప్రకటించే విషయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించి మోసం చేసిందో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముఖ్యంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఇప్పుడు ఏం లేదు ఇప్పుడు చూసేది ఏం లేదు ఒక మాట లేదు అన్నప్పుడు



వచ్చి ఏం చేస్తుంది అయినా కూడా అదే విధంగా వ్యవహరిస్తున్నాడని అందుకు అధికారం చేపట్టిన సంవత్సరం కావస్తున్న కాలమే నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ నాయకులు సముద్రాల సత్యం ,కామిటికారి అశోక్, బాంబే రవి, ఎలగల కుమారస్వామి, మంచన మల్లేష్, వీరబోయిన స్వామి, దార ఉదయ్, తదితరులు పాల్గొన్నారు

# సాగునీటి కాలువలను తక్షణమే పూర్తి చేయాలి

### సాగునీటి కాలువలను తక్షణమే పూర్తి చేయాలి

### -సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

గుండాల,నవంబర్ 7, ప్రభాత వార్త :

నియోజకవర్గంలో అసంపూర్తిగా ఆగిపోయిన సాగునీటి కాలువలను తక్షణమే ప్రారంభించి పనులను పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక వాసవి గార్డెన్ లో బద్దుల స్వామి అధ్యక్షతన జరిగిన సిపిఐ మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండాల మండలంలోని చెరువులు, కుంటలను నవాబ్ పేట్ రిజర్వాయర్ ద్వారా కొన్ని చెరువులు నింపినప్పటికీ, మొత్తం చెరువుల, కుంటలను నింపాలంటే అసంపూర్తిగా ఉన్న కాలువలను తక్షణమే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. . ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే సంక్షేమ పథకాలకు రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన లబ్ధిదారుల దరికి చేరేలా ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేయాలని ,పెండింగ్ లో ఉన్న రుణమాఫీ నిధులను





సకాలంలో విడుదల చేయాలని, అర్హులైన వారందరికీ తక్షణమే పెన్షన్లు ,కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు . కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని, ప్రజాక్షేత్రంలో ఎండగడతామనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కూసుమని హరిచంద్ర, మండల కార్యవర్గ సభ్యులు అనంతుల రామచంద్రయ్య, ఉప్పుల కొమరయ్య, జి వెంకన్న, ముఠామేస్త్రి, మోహన్ రెడ్డి, స్వామి ,బిక్షం ,చంద్రయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు తీరు పరిశీలన

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని కూరెళ్ల, రాఘవాపురం గ్రామాలలో కేంద్ర ప్రభుత్వ పథకాల పనులను నేషనల్ లెవల్ మనిటరింగ్ టీం సభ్యులు అర్జున్ యస్, సుహాబ్ ఎస్ గురువారం పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ, మహిళా సంఘం, పెన్షన్ల అమలు పనితీరుని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు నాయక్, ఇంచార్జి ఎంపీవో లోకేశ్వర్ రెడ్డి, ఏపీవో, ఈసీ, టీఏ, పీఎస్ఎస్ పాల్గొన్నారు.



## ఉచిత మెగా పశువైద్య శిబిరం

గుండాల,ప్రభాతవార్త :

మండలంలోని అంబాల గ్రామంలో పశుసంవర్ధకశాఖ ,పశుగణాబివృద్ధి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో 210 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు, 27 పశువులకి చుడి పరీక్షలు నిర్వహించి మందులని అందజేశారు. ఈకార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డా .యాకుబ్, పాల సెంటర్ చైర్మన్ జోగు మల్లేష్ ,వెటర్నరీ అసిస్టెంట్ ప్రవీణ్ ,గోపాలమిత్రలు వంగూరి గోవింద్, కృష్ణ,, శ్రీను, నరేశ్, సోమశేఖర్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.







## ధ్యానంతో ఏకాగ్రత, విద్యలోరాణింపు

రాజపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త



ధ్యానంతో ఆరోగ్యం, ఏకాగ్రత, విద్యలో రాణింపు సాధ్యమవుతుందని మాస్టర్ అంజయ్య శోభారాణి దంపతులు తెలిపారు. గురువారం రాజాపేట మండలం పాము కుంట, సింగారం బేగంపేట రఘునాథపురం పాఠశాలల్లో విద్యార్థులకు ధ్యాన విద్యార్థి పైలట్ ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా పిరమిడ్ సొసైటీ పి ఎస్ ఎస్ ఎం ఆధ్వర్యంలో హైదరాబాద్ మాస్టర్లు అంజయ్య శోభారాణి దంపతులు మెడిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంజయ్య శోభారాణి దంపతులతో పాటు రాజపేట మాస్టర్లు గొట్టిపాముల వెంకటేశం గౌటే బాలరాజు లు మెడిటేషన్ విధానాన్ని విద్యార్థులకు తెలిపారు. ప్రయోజనాలు వివరిస్తూ నిత్య కృత్యం లో ధ్యానం ఒక భాగం కావాలని విద్యార్థి దశ నుండి తప్పకుండా అలవర్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## ముదిరాజ్ లు కులగణనవినియోగించుకోవాలి.

.ఆలేరు నవంబర్ 7 ప్రభాతవార్త



ముదిరాజ్ లు సోదరులు అందరూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన ని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ లు అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుర్రాల బాలకృష్ణ ముదిరాజ్ కోరారు. గురువారం మండల కేంద్రం కొలనుపాక గ్రామం లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశం లో ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ. ఈ కుల గణన వల్ల రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ లు అందరికీ విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో సమన్యాయం జరిగే అవకాశం ఉంటుందని రాజకీయాల లో కూడా చట్టపరంగా అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సందర్బంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

తుర్కపల్లి, ప్రభాతవార్త ::

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక ,వ్యాపార ,విద్య, రాజకీయ, కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్లు ప్రతి ఇంటికి తిరిగి సర్వే అంశాలను పారదర్శకంగా పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నరసింహులు, మాజీ వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ యాట పెంటయ్య ,ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మిబాయి ,ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ మాలతి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు



## బీసీలను మోసగించింది గత పాలకులే

*హుజూర్‌నగర్ రూరల్, నవంబర్7,*

ప్రభాతవార్త: స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి బీసీల వెనుక బాటుతనానికి పాలకులు అనుకరించిన విధానాలే కారణమని బిసి హక్కుల సాధనసమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆరోపించారు .బుధవారం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న రోజుల్లో ఓట్లు మావే. సీట్లు మావే అనే నినాదంతో బీసీలను చైతన్యం చేస్తామని తెలిపారు . బీసీలనే కాకుండా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను కలుపుకొని రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు రచించినట్లు చెప్పారు. బీసీ లు ఏమార్పుగా ఉండటంతో శాసనసభ లో బీసీ ఎమ్మెల్యేల సంఖ్య 23 నుంచి 19 కి పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా ,ఉద్యోగ రంగాల్లో బీసీలు తీవ్రంగా మోసపోయారని అవన్నీ



బీసీలకు దక్కాలంటే రాజ్యాధికారం ఒకటే మార్గమని చెప్పారు . రాష్ట్రంలో ఎస్టి, ఎస్సీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ లు ఉన్నాయని 60 శాతం ఉన్న బిసిలకు మాత్రమే అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు . నాలుగు శాతం జనాభాకు ఈడబ్ల్యూఎస్ పేరుతో 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వటం ఎంటని ప్రశ్నించారు .ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ లు తగ్గించేంతవరకు పోరాటం చేయాలని అన్నారు .ఈ సమావేశంలో రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ ,పట్టణ సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు ,రైతు సంఘం నాయకులు మామిడి నరసయ్య, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలి

*హుజూర్‌నగర్ టౌన్ : ప్రభాతవార్త*

పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా రైస్ మిల్లు లో రోజు వారిగా పని చేసి దినసరి కూలీల వేతన కూలి రేట్లు పెంచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం. శ్రీను రైస్ మిల్లర్స్ యజమానులను కోరారు. హుజూర్ నగర్ గురువారం రైస్ మిల్ దినసరి కూలీల జనరల్ బాడీ సమావేశం చింతల వెంకటమ్మ, మోదాల గోపమ్మల అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా శ్రీలం. శ్రీను మాట్లాడుతూ రైసుమిల్లర్స్ తో గతంలో చేసుకున్న రెండు సంవత్సరాల అగ్రిమెంట్ డిసెంబర్ 2024 నాటికి పూర్తి అవుతున్నందున తిరిగి అగ్రిమెంట్ చేసుకో నుటకు మిల్లర్స్ అసోసియేషన్ కి డిమాండ్స్ కోరికల పత్రాన్ని ఇవ్వాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న కూలి పై 50 పెంచాలని అలవెన్సులు పెంచాలని



ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో దినసరి కూలీలు ఎం .మంగమ్మ మోదాల. ఆదెమ్మ వై .పద్మ .అంజమ్మ కారంగుల .చంద్రకళ పి. లింగమ్మ ,భూలక్ష్మి ఆర్. వీరమ్మ ఎం .రమణ ఎం .రాధా పి .సునీత .లక్ష్మి .సైదమ్మ. ఆదెమ్మ .లక్ష్మి కమలమ్మ .అనిత పాల్గొన్నారు

## పాలకవీడు:ప్రాథమికోన్నత పాఠశాలల జీవశాస్త్ర ఉపాధ్యాయుల సమావేశం

*ప్రభాతవార్త పాలకవీడు నవంబర్ 7:*

ప్రాథమికోన్నత పాఠశాలల స్థాయి కాంప్లెక్స్ సమావేశాలలో భాగంగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల జీవశాస్త్ర ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం పాలకవీడు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాన్ పహాడ్ లో జరగగా నేరేడుచర్ల గరిడేపల్లి పాలక వీడు మండలాల పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో జీవశాస్త్రం బోధించే స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుల బోధనా అభ్యసనను మెరుగు పరుచుకొనే కార్యక్రమం లో భాగంగా ప్రతీ నెల కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది అని ఈ సమావేశాల్లో జీవశాస్త్ర ఉపాధ్యాయులు బోధనలో కొత్తమెళకువలను నేర్చుకొని నూతన సిలబస్ కి అనుగుణంగా బోధన జరపాలని సూచించారు.....ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో వైద్య విద్యను అభ్యసించాలనే సంకల్పం బలపడాలంటే జీవశాస్త్ర బోధన నూతనం



మార్గాల్లో కొనసాగాలని సూచించారు...మన చుట్టు ఉండే పరిసరాలలో ఉండే జంతు వృక్ష జాతుల అధ్యయనం పై విద్యార్థులకు ఆసక్తి కలిగించేలా విద్యార్థి ఆధారిత బోధనాభ్యసన కృత్యాలను చేపట్టాలని తెలిపారు...ఈ సమావేశంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కొండా లింగయ్య గారూ... ఉపాధ్యాయులు బూర వెంకటేశ్వర్లు...శౌరీ.. శ్రీనివాసరెడ్డి...సైదయ్య మరియు జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాలుపంచుకున్నారు.

## సోషలిస్ట్ సమాజ సాధనే అమర వీరులకు నిజమైన నివాళి

**సిపిఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వెంకటేశ్వరరావు**

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 7 ప్రభాతవార్త*

సోషలిస్ట్ సమాజాన్ని సాధించడమే అమర వీరులకు నిజమైన నివాళి అని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోకినపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా అమరవీరుల వారోత్సవాల సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నుండి వర్తక సంఘం వరకు నాయకులు ర్యాలీ నిర్వహించి అనంతరం అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించారు. ముందుగా ఎర్రజెండాను డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య ఎగురవేసి అమర వీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి జోహార్లు అర్పించడం జరిగింది. అనంతరం సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోకినపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూపెట్టుబడిదారీ దోపిడి సమాజాన్ని ఓడించి, కార్మిక, కర్షక, కష్టజీవుల, స్త్రీల సమాన హక్కులను సాధించడం కోసం ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలపై జరుగుతున్న పెట్టుబడిదారీ దోపిడిని, భూస్వాముల పెత్తందారుల అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. దేశంలో పెట్టుబడిదారీ భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులను కాల్చి చంపుతున్నారని అన్నారు. దీని మీద ఎటువంటి న్యాయ విచారణ లేకుండా చేస్తున్నారని, కోర్టులను పాలకులు తమకు అనుకూలంగా ఉపయోగించుకుంటునా న్నరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో సంపదను అదానీ, అంబానీలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. నేడు రైతాంగానికి పండించిన పంటలకు పాలకులు గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతులను నిండా ముంచుతున్నారని, ఇది తప్పుడు మద్దతు అని విమర్శి




ంచారు. గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కనీసం రైతు బీమా గానీ, కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వడం లేదని అన్నారు. దేశ ంలో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన నిరుద్యోగం పెరిగిపోయిందని, ప్రైవేటీకరణ, సరళీకరణ, గ్లోబలైజేషన్ విధానాలతో దేశాన్ని సామ్రాజ్య వాదులకు, పెట్టుబడిదారీ వర్గాలకు తాకట్టు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. విప్లవోద్యమంలో అసువులు బాసిన తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చండ్ర పుల్లారెడ్డి, రాయల సుభాష్ చంద్రబోస్, డివి కృష్ణ, జంపాల ప్రసాద్, జార్జిరెడ్డి, పైలా వాసుదేవరావు, విక్రమ్, నీలం రామచంద్రయ్య, పోట్ల రామనర్సయ్య, గడ్డం వెంకటరామయ్య, ఎల్లన్న, రాయల చంద్రశేఖర్, మరోజు వీరన్న, యానాల మల్లారెడ్డి, చంద్రారెడ్డి, వీరారెడ్డి, జన్నుసార్‌ల ఆశయ సాధన కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, టియుసిఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, డివిజన్ నాయకులు అంబటి భిక్షం, పివైఎల్ జిల్లా నాయకులు వాసకర్ణాకర్, లక్ష్మి, పావని, మరియమ్మ, సత్తమ్మ, రేష్మ, రజాక్, శ్రీను, లక్ష్మయ్య, భాస్కర్, మాలంబి, ఫాతిమా తదితరులు




## బ్రిడ్జి పనుల్లో నాణ్యత పాటించాలి

*హుజూర్‌నగర్ టౌన్ : ప్రభాతవార్త*

హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలో గోవిందపురం వెళ్లే రహదారిలో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం పనులలో నాణ్యత పాటించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుర్గి బ్రహ్మ అన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులను పార్టీ నాయకులతో పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా నాణ్యతతో బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరారు. నిర్మాణ పళ్ళను త్వరితగతిన పూర్తి చేసుకొని వాహనదారులకు, స్థానికులకు రవాణా ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రేపాకుల మురళి, త యోహాను, శీలం శీను ఎలక సోమయ్య గౌడ్, నరసింహారావు అబ్రహం, వెంకటి తదితరులు పాల్గొన్నారు



## అవినీతి చైర్మన్ ను తొలగించాలంటూ డైరెక్టర్ల రాజీనామా

*నవంబర్ 7, ప్రభాతవార్త*

:మండల పరిధిలోని సర్వారం సింగిల్ విండో చైర్మన్ వీరం రెడ్డి శబిరెడ్డిని పదవి నుంచి తొలగించాలంటూ సంఘం డైరెక్టర్లు రాజీనామా చేశారని సంఘం ఉపాధ్యక్షులు గుమ్మడెల్లి కృష్ణకుమారి తో ఆరుగురు డైరెక్టర్లు డిమాండ్ చేశారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ సర్వారం సహకార సంఘాన్ని చైర్మన్ శంబిరెడ్డి అవినీతిమయం చేశాడని ఆరోపించారు. గతంలో జరిగిన ధాన్యం కొనుగోలు విషయంలో 77 వేల బస్తాల కుంభకోణం చేశారని ఆరోపించారు. రైతులకు ఎంతో అవసరమైన ఎరువుల పంపిణీ విషయంలో నిర్లక్ష్యం వహించారని ఇప్పటికి గోదాంలో నాలుగు సంవత్సరాల క్రితం వచ్చిన 5 00 మందు కట్టల బస్తాలు మగ్గుతున్నాయని తెలిపారు. సర్వారంలో గోదాం నిర్మించిన విషయంలో పది లక్షల అవినీతికి పాల్పడ్డారని చైర్మన్ తో పాటు మరో డైరెక్టర్ తో కలిసి మిగిలిన వారికి తెలియకుండా ఈ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. సొసైటీ కార్యాలయాన్ని నిర్మించకుండానే ఆ పేరుతో రైతులకు సంబంధించిన సొమ్మును రెండు లక్షల రూపాయలు డ్రా చేశారని ఆరోపించారు. అర్హులైన రైతులకు అందించాల్సిన రుణాలను తన తన బంధువుల పేరుతో అనుచరులకు రుణాలు ఇచ్చారని ఆరోపించారు. ఏడాది నుంచి డైరెక్టర్లతో జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించకుండా మినిట్ బుక్ ను కూడా తీసుకుని వెళ్లి చైర్మన్ శంబిరెడ్డి తన ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అవినీతి చైర్మన్ ని తొలగించి సంఘాన్ని కాపాడాలని ఉద్దేశంతో ఏడుగురు డైరెక్టర్లు రాజీనామా చేసేందుకు సిద్ధపడ్డారని తెలిపారు. ఈ అవినీతి ఆరోపణలపై చైర్మన్ సమాధానం చెప్పకుండా తిరుగుతున్నారని సంఘం అభివృద్ధిపై అభిమానం ఉన్న ట్లయితే డైరెక్టర్లు చేసిన అవినీతి ఆరోపణలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అవినీతికి పాల్పడిన చైర్మన్ శంబిరెడ్డికి అతనికి సహకరించిన డైరెక్టర్లకు ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదని తెలిపారు. ఈ సమావేశంలో సంగం వైస్ చైర్మన్ గుమ్మడల్లి కృష్ణకుమారితోపాటు డైరెక్టర్లు పెండెం ముత్యాలు, మూలగుండ్ల సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎల్లయ్య, చంద్రారెడ్డి, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.చైర్మన్ వివరణ : సర్వారం సహకార సంఘం చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి మాట్లాడుతూ సంఘంలోని కొంతమంది డైరెక్టర్లు తనపై చేసిన అవినీతి ఆరోపణలు అవాస్తవమని తెలిపారు. ఏడాది క్రితం ఇదే ఆరోపణలు చేసి అవిశ్వాసం పెట్టగా వీగిపోయిందని మళ్లీ ఇప్పుడు మరోసారి అవిశ్వాసం పెట్టగా అది కూడా వీగిపోవడంతో ఏం చేయాలో తెలియక గతంలోని ఆరోపణలనే మళ్లీ చేస్తున్నారని వివరించారు. ఉన్నతాధికారులు విచారణ నిర్వహించి అవినీతికి పాల్పడిన అప్పటి సీఈవో పరశురామును సస్పెండ్ చేయడం కూడా జరిగిందని తెలిపారు. చైర్మన్ కానీ డైరెక్టర్ గాని ఎలాంటి అవినీతికి పాల్పడలేదని సంబంధిత అధికారులు విచారణలో నిగ్గు తేల్చారని తెలిపారు. ప్రస్తుతం కొంతమంది డైరెక్టర్లు కావాలని రాజకీయం చేస్తూ రాజీనామా డ్రామా ఆడుతూ పాత ఆరోపణలే కొత్తవిగా చూపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేవలం మరో మూడు నెలల కాలమే పాలకవర్గానికి సమయం ఉందని, ఈ మూడు నెలల కోసం కుట్రలు కుతంత్రాలు రాజకీయాలు చేయడం సిగ్గుచేటని మూడు నెలల అనంతరం మళ్లీ ప్రజా క్షేత్రంలోకి వెళ్లి విజయం సాధించి సంఘాన్ని చేపడితే అందరు హర్షిస్తారని తెలిపారు

# పౌరులందరూ శాస్త్రీయ దృక్పథంను అలవర్చుకోవాలి

తిరుమలగిరి నవంబర్ 7 ప్రభాతవార్త.

బాల బాలికలంతా పాఠశాల స్థాయి నుండి శాస్త్రీయ దృక్పథంను అలవర్చుకోవాలని, సైన్స్ విషయాల పట్ల అవగాహన పెంచుకోవడానికి చెకుముకి టాలెంట్ టెస్ట్ లు చాలా దోహదం చేస్తాయని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాటిపాముల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు తండు ప్రభాకర్ అన్నారు. గురువారం మండలంలోని తాటిపాముల జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ 2024 నిర్వహించారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ కోఆర్డినేటర్ గా నలమాస బాలకిషన్ వ్యవహరించగా, డాక్టర్



మేడబోయిన లింగయ్య, పెరుమల్ల రాజీవ్, అర్.స్వప్న , పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## చదువుల తల్లికి ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి

తుంగతుర్తి, నవంబర్ 7. ప్రభాత వార్త

మండల పరిధిలోని వెంపటి ల గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన సిగ గౌతమి ఇటీవల వెల్లడిరచిన నీట్ ఫలితాల్లో ఎంబీబీస్ సాధించగా కాలేజీలో చేరడానికి ఫీజు కట్టలేక కూలి పనికి వెళుతున్న ఆ బిడ్డ వ్యధను తెలుసుకున్న తుంగతుర్తి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆ విద్యార్థికి హైదరాబాదులోని తన నివాసంలో రూ. 50 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కష్టపడి చదువుకొని పెంచిన నానమ్మ తాతయ్యలకు మంచిపేరు తేవాలని, డాక్టర్గా ప్రజలకు



సేవ చేయాలని విద్యార్థికి సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు తునికి సాయిలు, కొండగడుపుల నాగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు దేశ బోయిన హరీష్ యాదవ్, జెక్కి సతీష్, విద్యార్థిని బాబాయి సిగ మధు తదితరులు పాల్గొన్నారు

## మూసీ పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యమే ధ్యేయం

**-ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాహసోపేత నిర్ణయం**

**-ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**



వలిగొండ, ప్రభాతవార్త ::

మూసీ పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యం బాగుండాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన జన్మదినం సందర్భంగా నేడు యాదాద్రి లక్ష్మీనరసింహాస్వామిని దర్శించుకుని వలిగొండ మండలం సంగెం గ్రామంలోని మూసీ సందర్శనకు శ్రీకారం చుట్టనున్నారని ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం ఆయన స్థానిక శానసభ్యుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి పాదయాత్ర చేసే ప్రజలతో మాట్లాడే సభాస్థలిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మూసీ పరివాహక ప్రాంత ప్రజలు మూసీ కలుషిత నీరు త్రాగి, పండించే పంటలు కొనుగోలు రాక, గౌడన్నలు గీసిన కళ్ళు అమ్ముడుపోక ఈ ప్రాంత ప్రజల మనుగడ కాపాడడం కోసం మూసీని సుందరీకరణ చేసి పరిసర ప్రాంత ప్రజలను కాపాడబోతున్నాడని అన్నారు. ఇటీవల దక్షిణ కొరియా చెమ్స్ నదిని చింగ్ బాంగెలో ఏ విధంగా సుందరీకరించారో అంతకు మించి మూసీని సుందరీకరించారో అంతకు మించి మూసీని సుందీకరణ చేసి ప్రపంచపటంలో హైద్రాబాద్ పేరును సుందరీకరణతో అగ్రస్థానంలో నిలుపనున్నారని అన్నారు. మూసీ సుందరీకరణను పీపీ పద్దతిన (పబ్లిక్, ప్రైవేటు) చేయడం జరుగుతుందని, మూసీ సుందరీకరణ చేస్తే 25 సంవత్సరాల వరకు ప్రతిపక్ష పార్టీలు తెలంగాణ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కనుమరుగై పోతారని అన్నారు.

## మూసీలో పడి మృతిచెందిన పిల్లలను ఆర్థిక సహాయం

వలిగొండ, ప్రభాతవార్త :



ఇటీవల స్థానిక మూసీనదిలో చేపల వేటకు వెళ్ళి ప్రమాదశాత్తు నీట మునిగి మృతిచెందిన కళ్లెం జీవన్‌కిరణ్ కుటుంబసభ్యులకు స్థానిక భాస్కర మెడికల్ షాపు యజమాని కొండూరు భాస్కర్ గురువారం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో కాసుల వెంకన్న, కాంకల కిష్టయ్య, కొండూరు సాయి, బత్తిని నాగేష్, కళ్ళెం మారయ్య, పర్వతం, నర్సింహా, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

వలిగొండ, ప్రభాతవార్త ::



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి 12 గంటలకు మండలంలోని టేకులసోమారం గ్రామంలో చోటుచసుకుంది. వివరాలలోకి వెళితే .. వలిగొండ పట్టణానికి చెందిన ఎగ్గె మల్లేశం తనయుడు ఎగ్గె నవీన్ (24) తన బుల్లెట్ బైక్‌పై భువనగిరి నుంచి వలిగొండకు తన నివాసానికి వస్తుండగా ప్రమాదవశాత్తు ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టడంతో అక్కడిక్కడ మృతిచెందాడు. సమాచా రం తెలుసుకున్న కుటుంబసభ్యులు, పోలీసు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి మృతుని తండ్రి మల్లేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగేందర్‌గౌడ్ తెలిపారు.

## మాతృ సంస్థ సిపిఐలో చేరిన గిన్నెరెడ్డి వెంకటరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 7 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణం గోవిందపురంకు చెందిన మాజీ పిఏసిఎస్ చైర్మన్ గినె న్నరెడ్డి వెంకటరెడ్డి గురువారం సిపిఐ పార్టీలో చేరారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు ఆయనకు పార్టీ కండువా కప్పి సిపిఐ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురు సిపిఐ నాయకులు మాట్లాడుతూ వెంకటరెడ్డి తిరిగి పార్టీలో చేరడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీని వాస్, దేవరం మల్లీశ్వరి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, నాయకులు ఎల్లావుల రమేష్, మామిడి వెంకయ్య, జడ వెంకన్న పాల్గొన్నారు.






## ఓటు హక్కుపై అవగాహన

తిరుమలగిరి నవంబర్ 7 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండల తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీలతో మీటింగ్ నిర్వహించడం జరిగింది. సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ ఎండి జాన్ మహమ్మద్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఓటర్ నమోదుపై నవంబర్ 9 10 తిథిరాల్లో స్పెషల్ క్యాంపెనింగ్ ఉంది. కావున 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోగలరు. ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు కందుకూరు లక్ష్మయ్య జమిలాల్ సుధాకర్ వంశీ తదితరులు ఉన్నారు

## ఐ ఎ ఎల్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

తుంగతుర్తి నవంబర్ 7 ప్రభాతవార్త



ఈ నెల 9 న సూర్యాపేట జిల్లా కేంద్రము లో జరిగే ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఐ ఎ ఎల్ జిల్లా 2 వ మహాసభలను జయప్రదం చేయాలని తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఐఏఎల్ జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. న్యాయవాదుల కోసం ఈ మహాసభల్లో కొత్త చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఐ ఎ ఎల్ జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు తోగటి మురళి మాటాడుతూ మహాసభల్లో న్యాయవాదులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభల్లో జిల్లాలో ఉన్న న్యాయవాదులు ఎదుర్కొన్న సమస్యల పై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ జనరల్ సెక్రెటరీ పర్వీన్. ఐ ఎ ఎల్ నాయకులు న్యాయవాదులు గుగులోతు రాజారాం. బానోత్ ప్రతాప్. వంగల నాగరాజు. వజీర్. ఓర్సు రాజు. భానోత సతీష్. తదితరులు పాల్గొన్నారు

## ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయాలనుకోవడం అవివేకం

తుంగతుర్తి. నవంబర్ 7. ప్రభాతవార్త

గత ప్రభుత్వంలో పని చేసిన మాజీ మంత్రులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయాలనుకోవడం తమ అవివేకానికి నిదర్శనమని తుంగతుర్తిబిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎవరి ప్రభుత్వ ంలో నైనా పలనాపరమైన నిర్ణయాలు తీసుకునే హక్కు వారికుంటుందని అన్నారు. ప్రభుత్వం మారినప్పుడు లోపాలు ఎత్తి చూపి కేసులు పెట్టడం వలన పరిష్కారం ఉండదని అన్నారు. వాటిని సరి చేసుకుని పాలన సాగించాలని కక్షపూరిత చర్యలు చేయడం మంచిది కాదని అన్నారు

## నేడు స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మండలానికి రాక

మోతె.. నవంబర్ 7 ప్రభాత వార్త.

..మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి శుక్రవారం పాల్గొంటారని మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం గణపతి పూజ, మండపారాధన, శంకుస్థాపన, భజన కార్యక్రమం ఉంటుందని, కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని దేవస్థాన కమిటీ సభ్యులు కోరారు

## ఏఐటియుసి శిక్షణ తరగతులను దిగ్విజయం చేయాలి

*డిండి, నవంబర్ 7, ప్రభాతవార్త*




ఈ నెల 11న జరిగే ఏఐటీయూసీ జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల ను జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం డిండి మండలంలో ఏఐటీయూసీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను రాస్తూ 29 కోడ్లు ఉన్న చట్టాలను నాలుగు కోడ్లు గా కుదించి కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్నారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం 192 0 అక్టోబర్ 31వ తేదీన ఏర్పడినటువంటి భారతదేశంలో మొట్టమొదటి సంఘం ఏఐటియుసి ఆనాటి నుంచి నిత్యం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ,చట్టాల కోసం అనేక పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలు చేసి కార్మికుల నెత్తుటి మరకల పై నిర్మించినటువంట సంఘం ఏఐటియుసి మిర్యాలగూడ కరీం ఫంక్షన్ హాల్లో సోమవారం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ,కార్మికులు సమయాన్ని పాటించవలసిందిగా ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు భుషిపాక లింగమయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎలిమినేటి దేవయ్య ,గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు రామావత్ జోహార్ లాల్, బాలరాజు, అంజి, కిన్నెరగంగమ్మ, వంగూరి, సిపోరా, జంతుక భాగ్యమ్మ , ఔట లక్ష్మమ్మ, అవుట నీలమ్మ, అవుట సాలమ్మ కటికర్ల లక్ష్మమ్మ ,అవుట సైదమ్మ ,అవుట బాలమ్మ , అవుట చెన్నమ్మ , జహంగీర్ , సుగూరి ఆంజనేయులు పాల్గొన్నారు.

## శోభాయమానం.. ఆకాశదీపం

*చిట్యాల రూరల్, నవంబర్ 07, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని శ్రీసీతారామాంజనేయ సహిత అంబికా జగదీశ్వరాలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ప్రతిరోజూ శోభాయమానంగా ఆకాశదీపం వెలిగిస్తున్నారు. ఈనేపథ్యంలో ఆలయ అర్చకుడు బోగ మహేష్ పంతులు ఆలయ ధ్వజ స్తంభం వద్ద గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆకాశదీపాన్ని వెలిగించారు. ఆకాశదీపాన్ని సందర్శించేందుకు వచ్చిన పలువురు భక్తులకు స్వామివారి ఆశీర్వచనాలు అందజేసి, తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మోత్కూరు క్రీడాకారుడు ఎంపిక

*మోత్కూరు, ప్రభాతవార్త :*

త్వరలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న అండర్ 19 వాలీబాల్ పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లా జట్టుకు మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి గంగుల సాయి శంకర్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.ప్రభాస్ జస్టిస్ తెలిపారు. బుధవారం క్రీడాకారుల కోసం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన ఎంపికలో కళాశాల నుండి పాల్గొన్న వాలీబాల్ జట్టు నుండి విద్యార్థి ఎంపిక అయిన సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్న విద్యార్థిని గురువారం కళాశాల ప్రిన్సిపాల్ జి.ప్రభాస్ జస్టిస్, లెక్చరర్లు కళాశాలలో అభినందించారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించండి

*మోత్కూరు, ప్రభాతవార్త :*



మోత్కూర్ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు నో వెంటనే ప్రారంభించాలని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మార్కెట్ యార్డులో ధాన్యం కుప్పలు పరిశీలించిన ఈ సందర్భంగా మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి మండలపార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ మాట్లాడుతూ... రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ముందుకు సాగనట్లే రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ పతనంగాక తప్పదు జోష్యం చెప్పారు. మోత్కూర్ మార్కెట్ యార్డులో 20 రోజుల క్రితం స్థానిక శాసనసభ్యులు వద్ద కొనుగోలు కేంద్రం ప్రారంభించినప్పటికీ ఇప్పటివరకు క్వాంటలు వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్వాంటాలు వేయకపోవడంవల్ల రైతులు దళారులచేతుల్లో మోసపోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వానికి కాంట్రాక్టులు కమిషన్లు తప్ప ప్రజలమీద, ప్రజాసంక్షేమాల మీద సోయిలేదని ఆరోపించారు. సాగునీరు లేదు, రైతుబంధు లేదు, రైతుబీమాలేదు, కళ్యాణ లక్ష్మిపై తులంబంగారం లేదు, ఏ ఒక్కపథకాన్ని అమలు చేయలేని అసమర్థ ప్రభుత్వంఅని దుయ్యబట్టారు. వెంటనే కొనుగోలు ప్రారంభించి అన్నిరకాలవడ్లకు రూ.500 బోనస్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతుబంధు సమితి అధ్యక్షులు కొండ సోంమల్లు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మర్రి అనిల్ కుమార్ బయని పిచ్చయ్య అన్నందాసు విద్యాసాగర్ పొన్నె బోయిన మచ్చగిరి దండ్ల కిష్టయ్య బద్దం సంజీవరెడ్డి అమరేందర్ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*మోత్కూరు, ప్రభాతవార్త :*



మోత్కూర్ మండల కేంద్రం అన్నెపువాడలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కొనతం యాదయ్య కుటుంబానికి మోత్కూర్ స్వచ్ఛంద సేవా సంస్థ,మన మోత్కూర్ అనే వాట్సప్ గ్రూప్ ద్వారా దాతల సహకారంతో సేకరించిన రూ.20,000 వేల చెక్కును, 75 కేజీల బియ్యం, ఇతర కిరాణా సామాన్లను గురువారం యాదయ్య భార్య సుజాతమ్మ, కొడుకు అంజయ్యలకు మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మండల కాంగ్రెస్ నాయకుడు బద్దం నాగార్జున్‌రెడ్డిల చేతులమీదుగా అందించారు. మన మోత్కూర్ స్వచ్ఛంద సేవా సంస్థ నిరుపేదలకు, నిరుపేద విద్యార్థు లకు, వృద్ధులకు, దివ్యాంగులకు, ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న నిరుపేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ఆ కాలనీ వాసులు ,గ్రూప్ సభ్యులను అభినందించారు.... ఈ కార్యక్రమంలో గ్రూపు ప్రతినిధులు దబ్బేటి సోంబాబు,కారుపోతుల వెంకన్న గౌడ్,మొరిగాల శ్రీనివాస్,చల్ల వెంకట్ రెడ్డి, కోమటి జనార్దన్,జినుకల కనకయ్య,తమ్మినేని శ్రీనివాసరావు, మెంట నగేష్,దంతురి కృష్ణ,సుధాగాని ఆంజనేయులు,కొల శ్రీనివాస్, బండారు రాజ్ కోటి,జంగా సురేష్, అలకుంట్ల నర్సింహ,డెంకల రవి, టెంట్ దాత చాపల అంజయ్య, రాములు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నూతనంగా 14 నర్సరీలను ఏర్పాటు చేయాలి

**– ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ**

**మేళ్లచెరువు నవంబర్ 7 ప్రభాతవార్త** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన ఉపాధి హామీ మండల స్థాయి సమావేశంలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ మండలంలో ని 14 గ్రామ పంచాయితీల పరిధిలో నూతనంగా 14 నర్సరీలను ఏర్పాటు చేయాలని, లక్షా 49 వేల మొక్కలను నర్సరీల్లో పెంచాలని అనా న్నరు. నర్సరీల్లో విత్తనాల గురించి, మట్టి బ్యాగ్ ఫిల్లింగ్ ఏర్పాట్ల గురించి, నర్సరీలలో మొక్కల పెంపకం గురించి వివరించారు. పశువులు, గొర్రెల, మేకల షెడ్ల గురించి, చెక్ డ్యామ్‌ల గురించి, వర్మి కంపోస్టల గురించి, ఫామ్ ఫండ్‌ల గురించి, మరుగుదొడ్ల నిర్మాణాల గురించి, అన్ని గ్రామాల్లో పలు రకాల ఉపాధి హామీ పనుల గురించి చర్చించారు. ఉపాధి హామీ నిధుల ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందాలని, కూలీలకు, పేదలకు న్యాయం



జరగాలని అన్నారు. ఈ సమావేశంలో ఏపివో కన్నెకంటి శైల జ, మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్, షేక్ మోసిన్, పందిళ్లపల్లి గురవారెడ్డి, కొత్త ఉపేందర్, కనిశెట్టి నాగేంద్రబాబు, గుగులోతు నాగలక్ష్మి, షేక్ రషీద్, బండి రామకృష్ణ, కాంపాటి వెంకటేశ్వర్లు, శా ్యంకుమార్, గోరు గంటి దీప్తి, చక్కెర రాజశేఖర్‌రెడ్డి, రాంబాబు, కృష్ణవేణి, సందీప్, సైదావతి, వెంకటరెడ్డి, అరు ణ, బోయనాయక్‌తోపాటు అని న్న గ్రామ పంచాయితీల కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవం

*గుండాల, ప్రభాతవార్త :*



జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఐకెపి ఆధ్వర్యంలో మండలంలోని వంగాల, పెద్ద పడిశాల, బండ కొత్తపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఏపిఎం ఆంజనేయులు ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో సంఘ బంధం అధ్యక్షులు, కార్యదర్శులు సిసిలు, అగ్రికల్చర్ ఏఇఓలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీసాయినాధుని ఘనంగా కార్తీక దీపోత్సవం

**మేళ్లచెరువు నవంబర్ 7 ప్రభాతవార్త** స్థానిక శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో కార్తీక గురువారం సందర్భంగా దీపోత్సములు, దీప ప్రార్దనలు, పల్లకీ సేవలు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్న ప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఓజెటి తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**– ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ వెంకటరమణ**

*నేరేడుచర్ల నవంబర్ 7 ప్రభాతవార్త*



ఒకేషనల్ కోర్సు చేసే విద్యార్థులకు ప్రతి సంవత్సరం నిర్వహించే ఆన్ జాబ్ ట్రైనింగ్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ క ళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ వెంకటరమణ అన్నారు. వృత్తి విద్యా కోర్సులను అభ్యసిస్తున న్న ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులను గురువారం నేరేడుచర్ల వేర్‌హౌసింగ్ గిడ్డంగికి తీసుకు వెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓజెటి తరగతుల ద్వారా ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరుగుతుందన్నారు. రెండు నెలలపాటు నిర్వహించే ఈ తరగతులకు విద్యార్థులు తప్పక హాజజరు కావాలని కోరారు. ఇక ్కడ చేసే సూచనలు మీకు అవసరమైన అంశాలను ఎప్పటికప్పుడునోటు పుస్తకాలలో రాసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మద్దిమడుగు సైదులు, శ్రీనివాసులు, వెంకన్న, వీరునాయక్, ప్రసాద్, అపర్ణ, వీ రేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### -వైష్ణవి రైస్‌మిల్లును సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*మిర్యాలగూడ, నవంబర్ 7 ప్రభాతవార్త*





ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రైతులు పండించిన సన్న, దొడ్డు రకం వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర, బోనస్ పొందాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామ శివారులో గల శ్రీ వైష్ణవి రైస్‌మిల్‌ను సందర్శించారు. మిల్లు అవరణలో గల పరిసరాలను కలియతిరిగి ధాన్యం నిలువలనుపరిశీలించారు. అనంతరం అమె విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్‌లో ఏడు లక్షల 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యంవస్తుందన్న అంచనాలతో జిల్లా వ్యాప్తంగా వానకాలం ధాన్యం కొనుగోలు కొరకు ప్రభుత్వం 82 సన్న రకం, 258 దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకొరకు ఐకెపి, ఫాక్స్‌ల అధ్వర్యంలో కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. అందులో 2,80,000 మెట్రిక్ టన్నుల సన్నధాన్యం, 4,70,000 మెట్రిక్‌టన్నుల ధాన్యం వస్తుందన్న నేపథ్యంలో ఇప్పటి వరకు 30,000 మెట్రిక్ టన్నుల దాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. వాటికి సంబంధించిఏడు కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. రైతులు తొందరపడకుండా ప్రభుత్వ నిబంధనలను పాటించి, ధాన్యాన్ని అరబెట్టి నాణ్యత ప్రమాదంతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలన్నారు. రైతులకు జిల్లాలోఅరు గోదాములను ఏర్పాటు చేశామని, రైతులు అధిక ధరలకు విక్రయించేందుకు అణువుగా వాటిని అ గోదాములలో నిల్వ చేసుకొని మంచి ధరవచ్చినప్పుడే విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌మాలింపాటి, జిల్లా పౌరసరఫరాల అధికారివెంకటేశ్వర్లు, మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు దేవ్‌సింగ్, తహశీల్ధార్ హరిబాబు, మండల వ్యవసాయాధికారి దీరావత్ సైదానాయక్,రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ పట్టణ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరుశ్రీనివాస్, బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), పౌర సరఫరాలశాఖ నాయబ్ తహశీల్ధార్ జావేద్, కర్నాటి లక్ష్మినారాయణ, అర్ఐ సత్యనారాయణ,ఎఇఓ రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జీవన స్థితిగతులను మార్చాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం

### -రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

*భువనగిరి, ప్రభాతవార్త :*

మూసీ ప్రక్షాళన ద్వారా లక్షలాది మంది పేదల జీవనస్థితిగతులను మార్చాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ,యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మూసీ పాదయాత్రను పురస్కరించుకొని గురువారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా సంగం వద్ద ఏర్పాట్లను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో ఉన్న మూసీ నది రానురాను మురికి కూపంగా మారిపోయిందని, గడచిన 42 సంవత్సరాలుగా ఎన్నో ప్రభుత్వాలలో పనిచేసిన అనుభవం తనకుందని, మూసి ప్రక్షాళనకు అన్ని ప్రభుత్వాలు ప్రయత్నించినప్పటికీ అది సాధ్యం కాలేదని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇది సాహసోపేతమైన చర్య అని అన్నారు. సాగునీటితో పాటు, తాగునీరు అందించడమే కాకుండా, మూసీ పరివాహక ప్రాంతంలోని లక్షలాది పేద ప్రజల జీవన పరిస్థితులను మార్చేందుకు తమ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన చేపట్టనున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇది కష్టమైనప్పటికీ, ఇబ్బంది అయినప్పటికి ఖచ్చితంగా మూసీ నదిని ప్రక్షాళన చేస్తామని అన్నారు. మూసీ పరివాహక రైతులు, ప్రజలు, కులవృత్తుల ఈతి బాధలను ప్రత్యక్షంగా తెలుసుకొని వారికి మేలు చేసేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి తన జన్మదినం రోజు మూసి పాదయాత్ర చేపట్టనున్నారని, ఈ కార్యక్రమానికి అందరూ సహకరించి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు మూసినది లక్షలాది మందికి సాగు, తాగునీరు ఇచ్చిందని, అలాంటిది ఈరోజు మూసి వెంట నడవలేని పరిస్థితి ఉందని, దుర్గంధంతో ఉన్న మూసీ నదిని శుద్దీకరణ తర్వాత సాగునీటిని, తాగునీటిని అందించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు మేనిఫెస్టోలో ఈ విషయాలు తాము పొందుపరచనప్పటికి రాష్ట్ర ముఖ్యమంత్రి తన పుట్టినరోజున మూసీ నది వెంట పాదయాత్ర చేసి మూసీని శుద్దీకరణ చేయడం ద్వారా ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు కృషి చేస్తున్నారని అన్నారు .దీని ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లా తో పాటు, రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని, అందుకే మూసీ నది శాశ్వత పరిష్కారానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మిషన్ భగీరథ పేరు మీద రూ.50 వేల కోట్ల రూపాయలు, కాళేశ్వరం పేరు మీద లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేసి ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిందని ,కానీ మురికి కూపంగా మారిన మూసీ నది మాత్రం గుర్తుకు రాలేదనన్నారు.వారి వెంట భువనగిరి ఎంపీ ఛామల కిరణ్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,ఎం ఎల్ ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు, రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, డిఆర్డిఏ నాగిరెడ్డి, డిపిఓ సునంద ,రోడ్లు భవనాల శాఖ నల్గొండ జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు విద్యార్థుల్లో శారీరక మానసిక వికాసానికి తోడ్పడతాయి

### -ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

*తుర్కపల్లి,ప్రభాతవార్త :*



క్రీడలు విద్యార్థుల్లో శారీరక మానసిక వికాసానికి తోడ్పడతాయని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో తీన్మార్ మల్లన్న సౌజన్యంతో మాదాపూర్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో 68వ రాష్ట్ర పాఠశాల స్థాయి కమిటీ 2024 సంవత్సర క్రీడోత్సవాలను నిర్వహించారు ఈ సందర్భంగా క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కృషి చేయడం ఆనందదాయకమని అన్నారు. విద్యార్థి దశ నుండి పోటీ తత్వాన్ని పెంపొందించుకొని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని అన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడలు మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అండర్ 17 బాలుల 10 జట్లు అండర్ 14 బాలుర 10 జట్లు అండర్ 14 బాలికల పది జట్లు పోటీల్లో పాల్గొంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ,సెక్రెటరీ ఎస్జీఎఫ్ఐ తెలంగాణ ప్రిన్సిపాల్ జి సి పీ ఈ హైదరాబాద్ కుంభం రాంరెడ్డి, డిఈఓ కందుల సత్యనారాయణ,కో స్పాన్సర్స్ వట్టే జానయ్య యాదవ్, మాదాపూర్ కోశాధికారి చింతపండు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన




కార్యదర్శి కొమ్మిరిశెట్టి నరసింహులు, మాజీ వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ యాట పెంటయ్య, మాజీ ఉపసర్పంచ్ సీతరాజు, సీనియర్ నాయకులు సుంకరి శెట్టయ్య , ఎస్ఎంసి చైర్మన్ భాగ్యమ్మ, ఎంపిడిఓ ఝాన్సీ లక్ష్మిబాయి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ మాలతి, పీహెచ్సీ డాక్టర్ రుచిర, డిగ్రీ కాలేజ్ లెక్షరార్స్ అసోసియేషన్ కార్యదర్శి బాలరాజు, టి జీ పీ ఈ టి ఏ అధ్యక్షులు విజయ్ సాగర్,పీఈటిపీటిఎస్ సెక్రెటరీ కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బెజ్జల కిషన్, కార్యనిర్వాకులు విజయ్ కుమార్, గ్రామ వాలంటీర్స్, గ్రామస్తులు ,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ద్వారా దిగువకు నీరు విడుదల

### -పాల్గొన్న భువనగిరి ఎంపీ, రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ విప్

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం జంగంపల్లి గ్రామ సమీపంలో దిగువ ప్రాంతాలకు డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ధ్వారా నీటి విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ముఖ్య అతిథులుగా హాజరై దిగువ ప్రాంతాలకు నీటిని విడుదల చేసి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.జంగంపల్లి వద్ద సొంత నిధుల తో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ధ్వారా.యాదగిరిగుట్ట మండలం జంగంపల్లి,ధాతర్ పల్లి, రాళ్ళ జనగం, మల్లాపూర్,సైదాపూర్, మాసాయిపేట,తాళ్ల గూడెం,మైలర్ గూడెం,తాళ్లగూడెం ఇతర గ్రామాలకు నీరు చేరుతుందని.అదేవిధంగా మండలంలోని జంగంపల్లి, రాళ్ళ జనగం, ధాతర్ పల్లి,గొల్లగు డిసెల ు,యాదగిగుట్ట, వంగపల్లి,చోల్లేరు, మోటకొండూరు, చాడ, ఆత్మకూరు మండలంలోని బీక్కేరు వాగు వరకు ఈ నీరు చేరుతుంది.

